VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER QEAC No. E334
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
91(40) 27628104, 27674007
victoria.ashoknagar@gmail.com
www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 20, పేజీలు - 08


బుధవారం, మే 15, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

NEWS
- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## త్రిముఖ పోరులో వెనుకబడిన బీఆర్ఎస్.?

### - ఇక ఉనికి కష్టమేనా.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో సార్వత్రిక ఎన్నికల సంగ్రామం ముగిసింది. 62 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. మొత్తం 17 స్థానాలు ఉండగా 10 స్థానాల్లో పోలింగ్ శాతం 70 దాటింది. 2019 ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం పెరిగింది. అయితే రెండు రోజుల క్రితం వరకు రాష్ట్రంలో త్రిముఖ పోరు ఉంటుందని అంతా భావించారు. కానీ పోలింగ్‌డే(మే 13న) మాత్రం పోలింగ్ సరళిని బట్టి చూస్తే రేసు నుంచి బీఆర్ఎస్ తప్పుకుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రధాన పోటీ బీజేపీ, కాంగ్రెస్ మధ్యే జరిగిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**ఉనికి కష్టమే..**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ఇబ్బందులు పడుతోంది. చాలా మంది నాయకులు పార్టీని వీడారు. వీడేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలో పార్టీని కాపాడుకోవాల్సిన తరుణం వచ్చింది. ఓటమితో నైరాశ్యంలో ఉన్న గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడంతోపాటు లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టారు. దాదాపు 10 నియోజకవర్గాల్లో యాత్ర చేశారు. కానీ దాని ప్రభావం ఎన్నికల్లో పెద్దగా చూపలేదని తెలుస్తోంది.

**బీజేపీ-కాంగ్రెస్ మధ్యే ఫైట్..**

ఇక తాజాగా లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు ఎక్కువగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలే షేర్ చేసుకున్నట్లు తెలుస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్‌వైపు కాస్త ఎక్కువ మంది మొగ్గు చూపారని అంచనా వేస్తున్నారు. కేంద్రంలో బీజేపీ ఉండాలన్న అభిప్రాయంతో గ్రామీణులు కూడా ఈసారి బీజేపీకి ఓటు వేశారని అంచనా వేస్తున్నారు. మొత్తంగా ప్రధాన పోటీ రెండు జాతీయ పార్టీల మధ్యే సాగినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌తోపాటు 16 స్థానాల్లోనూ బీజేపీ గట్టి పోటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో బీజేపీ%-%ఎంఐఎం మధ్య పోటీ నెలకొనగా మిగతా 16 స్థానాల్లో కాంగ్రెస్ %-% బీజేపీ మధ్యే నువ్వా నేనా అన్నట్లు పోటీ సాగిందంటున్నారు.

**చెరి సంగం..**

లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ సరళిని బట్టి ఫలితాల్లో బీజేపీ, కాంగ్రెస్ చెరి సగం పంచుకుంటాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బీజేపీ 7 నుంచి 8 సీట్లు, కాంగ్రెస్ కూడా 7 నుంచి 6లో ▶

## వారణాసిలో హ్యాట్రిక్‌పై గురి

### - నామినేషన్ వేసిన ప్రధానమంత్రి మోదీ

- వరుసగా మూడోసారి పోటీచేస్తోన్న ప్రధాని మోదీ
- నామినేషన్ కార్యక్రమానికి అతిరథ మహారథులు
- చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ హాజరు



**వారణాసి (ప్రశ్న న్యూస్)** అతిరథ మహారథులు, రాజకీయ ఉద్దండులు, 12 మంది ముఖ్యమంత్రులు, ఇతర బీజేపీ నేతలు, కార్యకర్తలు సమక్షంలో ప్రధానమంత్రి మోదీ నామినేషన్ ప్రక్రియ అట్టహాసంగా సాగింది. ఉదయం 9 గంటలకు ప్రత్యేక పూజలు అనంతరం ర్యాలీగా కలెక్టర్ ఆఫీస్ వరకు చేరుకున్న మోదీ అక్కడి నుంచి ఒంటరిగానే కార్యాలయంలోకి వెళ్లి నామినేషన్ వేశారు. వరుసగా మూడోసారి వారణాసి నుంచి పోటీ చేస్తున్న నరేంద్రమోదీ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం మోదీపై అజయ్‌రాయ్ అనే కాంగ్రెస్ నేత పోటీలో ఉన్నారు. 2014లో వడోదర, వారణాసిలో పోటీ చేసిన మోదీ 2019, 2024లో మాత్రం వారణాసి నుంచి మాత్రమే పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఆరు లక్షలకుపైగా మెజార్టీ వస్తే 2014లో నాలుగు లక్షలకుపైగ మెజార్టీ వచ్చింది. వరుసగా మూడోసారి వారణాసి నుంచి పోటీ చేస్తున్న నరేంద్రమోదీ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు 6లో ▶

## డీజీపీకి చంద్రబాబు ఫోన్

### - హింస ఘటనలపై డీజీపీకి ఫిర్యాదు



6లో ▶

## పల్నాడు, చంద్రగిరిలో ఉద్రిక్తం

- టీడీపీ ఆఫీసుపై వైసీపీ నేతల దాడి, వాహనాలకు నిప్పు
- చంద్రగిరిలో టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై దాడి - కారు ధ్వంసం - గాల్లోకి కాల్పులు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికల పోలింగ్ ముగిసినప్పటికీ ఆ వేడి మాత్రం చల్లారడం లేదు. సోమవారం మధ్యాహ్నం వరకూ ప్రశాంతంగా సాగిన పోలింగ్ సాయంత్రమయ్యేసరికి పలుచోట్ల ఉద్రిక్తతలకు దారితీసింది. ముఖ్యంగా పల్నాడు, చంద్రగిరి ప్రాంతాల్లో మంగళవారం కూడా హైటెన్షన్ వాతావరణం కొనసాగింది. పల్నాడు జిల్లా కొత్తగణేషునిపాడులో మంగళవారం కూడా ఉద్రిక్తతలు కొనసాగాయి. 6లో ▶



## తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో 65.67 శాతం పోలింగ్

### - భువనగిరిలో అత్యధికం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో 65.66 శాతం పోలింగ్ నమోదయింది. గత ఎన్నికల కంటే ఈసారి పోలింగ్ శాతం పెరిగింది. తుది పోలింగ్‌పై బుధవారం నాటికి స్పష్టత వచ్చే అవకాశముంది. అత్యధికంగా భువనగిరిలో 76.78 శాతం, అత్యల్పంగా 48.48 శాతం ఓటింగ్ నమోదయింది. అన్నింటికంటే పట్టణ ప్రాంతాలైన హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల నియోజకవర్గాల్లోనే అత్యల్ప ఓటింగ్ నమోదయింది. వివిధ లోక్ సభ నియోజకవర్గాల ఓటింగ్ ఇలా ఉంది... ఆదిలాబాద్ 74.03 శాతం, పెద్దపల్లి 67.87 శాతం, కరీంనగర్ 72.54 శాతం, నిజామాబాద్ 71.92 శాతం, జహీరాబాద్ 74.63 శాతం, మెదక్ 75.09 శాతం, మల్కాజ్‌గిరి 6లో ▶

## విద్యుత్ శాఖలో కావాలనే పవర్ కట్ చేస్తున్నారు

- తెలంగాణలో బీజేపీ వేవ్ లేదన్న రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ 9 నుంచి 13 సీట్లు గెలుస్తుందన్న ముఖ్యమంత్రి
- ఫోన్ ట్యాపింగ్ కేసుపై అసెంబ్లీలో చర్చిస్తామని స్పష్టీకరణ
- రైతు రుణమాఫీకి కార్పొరేషన్ ఏర్పాటు
- త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) విద్యుత్ శాఖలో కొందరు కావాలనే పవర్ కట్ చేస్తున్నారని అందుకే కొన్నిచోట్ల విద్యుత్ కోతలొస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు కొందరితో ఇలాంటి తలతిక్క పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ వేవ్ ఏమీ లేదని తాము 9 నుంచి 13 లోక్ సభ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆరేడు స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీకి కనీసం డిపాజిట్లు కూడా 6లో ▶

## కాంగ్రెస్, బీజేపీలకు చమటలు పట్టించాం

- బీజేపీ కోసం కిషన్ రెడ్డి కంటే రేవంత్ ఎక్కువ కష్టపడ్డారన్న కేటీఆర్
- ఆరేడు లోక్ సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులను నిలబెట్టిందని విమర్శ
- ఢిల్లీలో కుస్తీలు, గల్లీలో దోస్తీలుగా కాంగ్రెస్, బీజేపీ రాజకీయం కనిపిస్తోందని ఆగ్రహం
- కరీంనగర్, నిజమాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరిలలో డమ్మీ అభ్యర్థులను నిలబెట్టిందన్న కేటీఆర్

**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో మొత్తం 17 స్థానాల్లో కొన్ని చోట్ల బీజేపీ, కొన్ని చోట్ల కాంగ్రెస్ కు ధీటుగా పోటీ ఇచ్చామన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఒక్క సీటు ఐనా వస్తుందా, అనే స్థితి నుంచి ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి ముచ్చెమటలు పట్టించామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఎక్కువ సీట్లు బీఆర్ఎస్ గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ప్రాంతీయ శక్తులే దేశంలో నిర్ణయాత్మక శక్తిగా మారనున్నాయని, కాంగ్రెస్, బీజేపీకి మెజార్టీ రాదని జోస్యం 6లో ▶



## తాడిపత్రిలో టెన్షన్ టెన్షన్

- పెద్దారెడ్డి ఇంటికి జేసీ ప్రభాకర్ రెడ్డి
- పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం తాడిపత్రిలో టిడిపి వైసిపి వర్గీయుల మధ్య ఘర్షణ రాళ్ల దాడికి దారి తీయగా, ఈ దాడిలో ఇరు వర్గాలకు చెందిన ఇద్దరు గాయపడటంతో పాటు, పోలీసులు కూడా గాయపడ్డారు. ఎస్పీ వాహనాన్ని ఆందోళనకారులు ధ్వంసం చేశారు. సోమవారం జరిగిన ఈ ఘటనలో 6లో ▶

## వాటి భరతం పడతా

### - త్వరలోనే పాదయాత్ర చేస్తా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత ఇప్పుడు ట్రెండింగ్‌గా మారారు. లోక్ సభ ఎన్నికల ప్రచారం సమయంలో ఆమె చేసిన కొన్ని పనులు, ఆమె చేసిన వ్యాఖ్యలతో చర్చనీయాంశంగా మారిన మాధవీలత, తాజాగా మే 13న జరిగిన పోలింగ్ ప్రక్రియలో ఆమె చేసిన హడావుడితో మరోసారి వార్తల్లో నిలిచారు. హైదరాబాద్ లోక్ సభ సెగ్మెంటులోని పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు వచ్చిన ముస్లిం మహిళలను బురా?లు తీయాలని, ఆధార్ కార్డులు చూపించాలంటూ హడావుడి చేయటం వివాదాస్పదంగా మారింది. ఎన్నికల అధికారి ఆదేశాలతో ఆమెపై పోలీసులు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారు. దీంతో ఎన్నికల ప్రచారం మొదలుపెట్టినప్పటి నుంచి పోలింగ్ పూర్తయ్యేవరకు మాధవీలతపై పలు కేసులు నమోదయ్యాయి. అయితే ఈ వివాదంపై స్పందించిన మాధవీలత నిజాలు మాట్లాడినందుకు తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను తాను మెడల్స్‌గా భావిస్తానని తెలిపారు. మైనర్‌లతో ఓటు వేయించినా కేసు నమోదు చేయని అధికారులు.. తనపై మాత్రం స్వేచ్ఛగా కేసులు పెడుతున్నారన్నారు. ఒక అభ్యర్థిగా ఓటర్లను తనిఖీ చేసే హక్కు తనకు ఉందని, మర్యాదగా ముస్లిం మహిళా ఓటర్ల బురా? తొలగించమని అడిగానని ఆమె తెలిపారు. అందులోనూ తప్పులు వెతికితే.వారు భయపడుతున్నట్లే అన్నారు. మరోవైపు 150 మంది మహిళలను మరో ప్రాంతం నుంచి తీసుకొచ్చి ఓట్లు వేపిస్తున్నారన్న సమాచారం రావటంతో తాము ఆ పోలింగ్ బూత్‌కు 6లో ▶

## విదేశీ టూర్‌కు సీబీఐ కోర్టు గ్రీన్ సిగ్నల్

- అక్రమాస్తుల కేసులో ప్రధాన నిందితుడిగా వైఎస్ జగన్
- విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి తప్పనిసరి
- ఆ మేరకు బెయిల్ షరతులు
- ఈ నెల 17 నుంచి జూన్ 1 వరకు విదేశాల్లో సీఎం జగన్ కుటుంబం విహారయాత్ర
- అనుమతి కోరుతూ సీబీఐ కోర్టులో దరఖాస్తు చేసుకున్న సీఎం జగన్

**అమరావతి/ హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విదేశీ పర్యటన కోసం సీబీఐ కోర్టు అనుమతించింది. ఆయన ఈనెల 17 నుంచి జూన్ 1 వరకు యూకే వెళ్లేందుకు సీబీఐ కోర్టును ఇటీవలే అనుమతి కోరారు. కుటుంబంతో కలిసి జగన్ విదేశాలకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. తాను తన ఫ్యామిలీతో కలిసి జెరూసలేం, లండన్, స్విట్జర్లాండ్ వెళ్లాల్సి ఉందని జగన్ తన పిటిషన్ లో కోర్టుకు తెలిపారు. అంతేకాక, లండన్‌లో తన కుమార్తెలు చదువుకుంటున్నారని 6లో ▶



## కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

- మే 20వ తేదీ వరకు రిమాండ్‌ను పొడిగించిన రౌస్ అవెన్యూ కోర్టు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని మే 20వ తేదీ వరకు పొడిగించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించిన ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కేసులో రిమాండ్ ముగియడంతో కవితను వర్చువల్ గా ఆన్ లైన్‌లోనే రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు మేజిస్ట్రేట్ 6లో ▶



# 81 శాతానికి చేరిన పోలింగ్

**విజయవాడ :** ఏపీలో అర్ధరాత్రి 2 గంటల వరకూ పోలింగ్ జరిగినట్లు ఎస్ఈసీ ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. 2019 ఎన్నికల్లో 79.2 శాతం పోలింగ్ నమోదైందని ఈసారి దానికంటే పెరిగే అవకాశం ఉందని స్పష్టం చేశారు. విజయవాడ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కీలక విషయాలు వెల్లడించారు. రాష్ట్రంలో 0.6 శాతం పోస్టల్ బ్యాలెట్?తో కలిపి మొత్తం 79.8 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. మే 13న జరిగిన ఎన్నికల్లో అర్ధరాత్రి 12 గంటల వరకూ 78.25 శాతం పోలింగ్ నమోదైనట్లు అంచనా వేశారు. వీటికి 1.2శాతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కలిపితే 79.4 శాతం నమోదవుతుందని వివరించారు.రాత్రి 12 తర్వాత కూడా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు క్యూలో ఉన్నట్లు తెలిపారు. వారి కోసం ప్రత్యేకంగా కొత్త ఇఎఓ లు ఏర్పాటు చేశామన్నారు. సుమారు 20 కేంద్రాల్లో కొత్త ఇఎఓ లకు మాక్ పోలింగ్ నిర్వహించి ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామన్నారు. ఈరోజు మధ్యాహ్నం వరకు పూర్తి వివరాలు, నమోదైన పోలింగ్ శాతం కూడా వస్తుందని చెబుతున్నారు. ఇప్పటి వరకు నమోదైన పోలింగ్ సరళిని బట్టి 81శాతం వరకు నమోదై ఉండవచ్చని తాము అంచనావేస్తున్నట్లు తెలిపారు. సరైన గణాంకాలు ఈరోజు సాయంత్రానికి తెలుస్తుందన్నారు.

## చిలుకూరు శ్రీ అభయ ఆంజనేయ స్వామి
# దేవాలయంలో అన్నదానం

**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా చిలుకూరు గ్రామంలోని నేషనల్ హైవే పక్కన కట్టకమ్మ గూడెం పోయే రోడ్డులో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు వైశాఖమాసం మొదటి మంగళవారం, సప్తమి తిథి, పుష్యమి నక్షత్రం సందర్భంగా,మన చిలుకూరు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించారు.తదనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు హుజూర్ నగర్ వాస్తవ్యులు శ్రీ, పత్తిపాటి వెంకట రమణారావు, శ్రీ నివాసపురం. జింకల.వీరాంజనేయులు, విజయవాడ వాస్తవ్యులు పీ.వీ.ఎల్.డి ప్రసాద్ అన్నదాన వితరణ చేశారు. అన్నదాతలకు ఆలయ అర్చకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలుకూరు మండలం ఆఫీసర్ ఎంపీడీవో శ్రీమాన్ కందాళ.గిరిధరా చార్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, సభ్యులు వీరబాబు, శ్రీనివాస రావు, శంభిరెడ్డి, దొడ్డా.వెంకటేశ్వర్లు,కొల్లు.సైదయ్య, బద్రి. రంగారావు, చంద్రయ్య, వెంకట్రావమ్మ, లక్ష్మీ, రోజా భవాని, అనురాధ, రమేష్ , కొడారు బాబు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరూ ఊహించని మెజారిటీతో ఆర్ఆర్ఆర్ గెలువబోతున్నారు

**- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతిఒక్కరికీ రుణపడి ఉంటాం**

**- జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**



**ఖమ్మం** భారతదేశ దశదిశను మార్చేందుకు ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకున్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు. ధన్యవాదాలు తెలుపు కుంటున్నానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన రామసహాయం రఘురాం రెడ్డిని గెలిపించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల్లో ఓటు వేసిన ప్రజానీకానికి రుణపడి ఉంటామన్నారు. ఇందుకోసం రాత్రింబవళ్లు నిద్రహారాలు మాని కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల, అభిమానుల, కార్యకర్తల సేవలు మరువలేనివన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు మండుటెండను సైతం లెక్కచేయకుండా పోలింగ్లో పాల్గొన్నారంటే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. గెలుపు కళ్లముందే కనబడుతుందని ఉమ్మడి ఖమ్మంజిల్లా చరిత్రలోనే ఎవరూ ఊహించనంత మెజారిటీతో ఆర్ఆర్ఆర్ గెలువబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. అలాగే పాలేరు నియోజకవర్గ బాధ్యుడిగా వ్యవహరించిన తనకు పాలేరులో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఆదరించిన తీరు ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతిఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయడం జరిగిందన్నారు. వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు.

## బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త యువనేత రితేష్ కుమార్ రెడ్డికీ బయనపల్లె యూత్ ముందస్తు అభినందనలు



**బద్వేలు** బద్వేలు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త యువనేత రితేష్ కుమార్ రెడ్డి కీ బయనపల్లె పంచాయతీ యూత్ ముందస్తు అభినందనలు తెలిపింది మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పంచాయతీ మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కలిసి రోశయ్యకు అభినందనలు తెలిపారు రోశయ్య విజయం కోసం వీరంతా గత కొంతకాలంగా ఎంతో కష్టపడ్డారు సోమవారం జరిగిన పోలింగ్లో ఓటర్లను సమీకరించడంలో వీరంతా కీలక పాత్ర పోషించారు దొంగ ఓట్లు పడకుండా కట్టడి చేశారు రితేష్ రెడ్డి బద్వేల్ మండలంలో పాదయాత్ర చేసినప్పుడు వీరంతా ఆయనతోపాటు కొన్ని మైళ్ళు నడిచి సంఘీభావం తెలిపారు

ఎన్నికల ప్రచారంలో తమ వంతు పాత్ర నిర్వహించారు తెలుగుదేశం పార్టీ ఎలాంటి కార్యక్రమం చేపట్టిన తమ వంతు పాత్ర పోషించారు పంచాయతీలో రెండు మూడు సార్లు ఎన్నికల ప్రచారం చేశారు అప్పుడు కూడా వీరంతా ముందు ఉండి నడిపించారు బద్వేల్ అసెంబ్లీ కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్య కడప పార్లమెంట్ తెలుగుదేశం అభ్యర్థి భూపేష్ రెడ్డి లకు ఓట్లు వేయించడంలో తమ పాత్ర పోషించారు ఎన్నికల్లో తప్పకుండా గెలుస్తారని వీరు ఎంతో నమ్మకం పెట్టుకున్నారు ఇదే విషయాన్ని వీరంతా వారికి చెప్పడం జరిగింది విజయం తప్పదని ఈ విషయంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదని పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో ఓటర్లంతా కమలం సైకిల్ గుర్తుపై ఓట్లు వేసినట్లు వారు ఆయనకు తెలిపారు బొజ్జ ఆయనకు అభినందనలు తెలిపిన వారిలో పిల్లి భాస్కర్ బాబు భాస్కర్ రెడ్డి సురేష్ నాగ సుబ్బారెడ్డి వెంకట సుబ్బారెడ్డి బత్తల రవి రామచంద్ర మనీ రాజేష్ సుమంత్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు

# అభివృద్ధిని మరిచి అరాచకాలను ప్రోత్సహిస్తోండ్లు

**- మంత్రికి చిత్తశుద్ధ ఉంటే చిన్న కాళేశ్వరానికి నిధులు వచ్చేవి - జిల్లా పరిషత్ ఛైర్మన్ పుట్ట మధూకర్**



పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన మంత్రి ఈ ప్రాంత అభివృద్ధిని మరిచి అరాచకాలను ప్రోత్సహిస్తోండ్లని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ ఛైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పుట్ట మధు0 మాట్లాడుతూ పదేళ్ల కాలంలో ఐదేళ్లు పదవి పోయి, మరో ఐదేళ్ల అధికారంలో లేకుండా ఉండి అధికారంలోకి వచ్చిన మంథని ఎమ్మెల్యే ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రజాసంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మొసలి కన్నీళ్లు కార్చి అధికారంలోకి వచ్చారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హమీలు నెరవేర్చడంలో విఫలం అయ్యారని ఆయన విమర్శించారు. అభివృద్ధి సంక్షేమంపై దృష్టి పెట్టకుండా ప్రజలను భయాందోళనలకు గురిచేసే విధంగా ఇప్పటి వరకు 35ఎంఎం ట్రయల్ మాత్రమే చూశారు ఇక ముందు 70ఎంఎం సినిమా చూపిస్తానని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు మాసాల్లో చిన్న కాళేశ్వరం పూర్తి చేసేందుకు నిధులు కేటాయించడం, తాడిచర్ల భూపాలపల్లి రోడ్డు నిర్మాణం కోసం నిధులు తీసుకురావాలనే ఆలోచన చేయలేదన్నారు. ఐదు మాసాల్లో ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఆలోచన చేసిఉంటే ఓడేడ్ బ్రిడ్జి కూలిపోయేది కాదని ఆయన అన్నారు.కేవలం మూడు నాలుగు కోట్ల నిధులు తీసుకు రావడంలో మంథని ఎమ్మెల్యే విఫలం అయ్యాడని ఆయన విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో సమీక్షలు చేయకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులపై రౌడీ షీట్లు ఎలా ఓపెన్ చేయాలని, ఇక్కడ ఉన్న సంపదను ఎలా తరలించాలనే ఆలోచన చేశారని ఆయన వివరించారు. ఐదు మాసాల కాలంలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని, ప్రజలకు ఇచ్చిన హమీలపై దృష్టిపెట్టకుండా కాలం వృదా చేశారన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్రెడ్డి, ఇక్కడ మంథని ఎమ్మెల్యే ఒక్కటేనని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈనాడు ఎన్నికల సమయంలో రాజ్యాంగం మారుస్తారని బీజేపీపై విషప్రచారం చేస్తున్న కాంగ్రెస్కు బుద్ధి చెప్పేలా రాజ్యాంగంపై అవగాహన కల్పించే బాధ్యత తామే తీసుకుంటున్నామని అన్నారు. రాజ్యాంగం గురించి తెలియక పోవడం మూలంగానే 50ఏండ్లుగా మూడు ఓట్లు ఉన్న ఒక్క కుటుంబం, మూడు వందలు ఉన్న ఒక్క కులం, కాంగ్రెస్ పార్టీ ఇంత పెద్ద సమాజాన్ని ఏలుతోందన్నారు. తాము పట్టుమని పదిమంది ఉన్నా పిడికిలి బిగించి పోరాటంచేస్తామన్నారు. భయానికో ప్రలోభాలకో పదవుల కోసం పార్టీ మారినోళ్లు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, పార్టీ మారినోళ్ల ఇంట్లో పింఛన్ రావాలన్నా, రైతుబంధు రావాలన్నా, ఇతర పథకాలు రావాలన్నా ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమనే విషయాన్ని గుర్తించాలన్నారు. పార్టీ మారినా వారు తల ఎత్తుకునేలా చేసేది బీఆర్ఎస్ పార్టీ అని గుర్తించాలన్నారు. గ్యారెంటీ పథకాలు, హమీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్పార్టీ ప్రజల్లో విశ్వసం కోల్పోయిందని, ప్రజలు కాంగ్రెస్పార్టీపై నమ్మకం లేక బీఆర్ఎస్ పార్టీని ఆదరించారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్కు ప్రజలు మద్దతుగా నిలిచారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నా అధికార పార్టీకి భయపడకుండా పార్టీని కాపాడుకునేందుకు ప్రయత్నం చేసి నిలబడ్డ ప్రతి కార్యకర్తతో పాటు ప్రజాసంక్షేమం, అభివృద్ధిని చూసి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆదరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయనధన్యవాదాలు తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, జక్కు రాకేష్, కౌన్సిలర్ గర్రెపల్లి సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## బద్వేల్లో తెలుగుదేశం నాయకులు
# దౌర్జన్యాలకు పాల్పడ్డారు

**- ఓటమిని ముందే గుర్తించిన తెలుగుదేశం**

**- వైకాపా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా**



**బద్వేలు** బద్వేలు అసెంబ్లీలో తమ ఓటమిని ముందే గుర్తించిన తెలుగుదేశం పార్టీ పోలింగ్ రోజున అనేక దౌర్జన్యాలకు పాల్పడిందని వైకాపా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి అసెంబ్లీ వైకాపా అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఆరోపించారు వారు మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు వైయస్ఆర్సీపీ బద్వేలు ఎమ్మెల్యే అభ్యర్థురాలు సుధమ్మ గెలుస్తున్నారన్న సంకేతాలు వెళ్లడంతో టీడీపీ నేతలు కవ్వింపు చర్యలతో అరాచకాలకు తెగబడ్డారని ఆరోపించారు బద్వేల్ మున్సిపాలిటీ చెన్నకేశం పల్లె లో వైకాపా ఏజెంట్ మల్లికార్జున్ రెడ్డి పై దాడి అనుమానషం అని వారు తెలిపారు
పోలింగ్ బూతులోకి వెళ్లి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డి అనుచరులు 20 నిమిషాలపాటు మా ఏజెంట్ల పై దాడి చేశారని ఆరోపించారు రితిష్ రెడ్డి 5 వాహనాలలో తన అనుచరులతో పోలింగ్ కేంద్రంలోకి వచ్చేందుకు ఎవరు అనుమతించారు పోలీసులు వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలి తాత వీరారెడ్డి ట్రెండ్ ను మనవడు రితిష్ రెడ్డి ఫోలో అవుతున్నాడు బూత్ క్యాప్చర్ చేసే అలవాటు తాత నుండి మనవడికి వచ్చినట్లుంది ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశాం అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని వార్డ్ డిమాండ్ చేశారు ఇంత జరిగిన పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించినట్టు వారు ఆరోపించారు విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు

## మూడంచెల భద్రతా
# ఏర్పాట్ల మధ్య ఈవీఎంలు

**- ఏలూరు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్**

**- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్**

ఏలూరు జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసిందని, ఈవీఎం లను మూడంచెల భద్రత వ్యవస్థల మధ్య భద్రపరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. జిల్లాలో సోమవారం ఏలూరు పార్లమెంట్ మరియు 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతవాతావరణంలో నిర్వహించడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియ ముగించుకుని ఏలూరులోని సర్. సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీకి చేరుకున్న పోలింగ్ సిబ్బంది స్ట్రాంగ్ రూమ్ లలో ఈవీఎం లను భద్రపరిచే కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం వరకు జిల్లా కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ కు జిల్లా యంత్రాంగం తీసుకున్న పటిష్టమైన చర్యల కారణంగా పోలింగ్ సిబ్బంది ఎటువంటి ఇబ్బందులు పడకుండా పోలింగ్ ప్రక్రియ జరిగిందన్నారు. జిల్లాలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలలో 83. 4 శాతం ఓట్లు పోలయ్యాయన్నారు. జిల్లాలో కొన్ని ప్రాంతాలలో సోమవారం సాయంత్రం 6 లోపున పోలింగ్ స్టేషన్ లో ఉన్న ఓటర్లందరికీ ఓటు హక్కు కల్పించామని, రాత్రి వరకు పోలింగ్ పోలింగ్ జరిగిందన్నారు.
అనంతరం ఆయా ప్రాంతాల నుండి సిబ్బంది ఈవీఎంలను తీసుకుని వచ్చి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచే కార్యక్రమం మంగళవారం ఉదయం వరకు జరిగినీదన్నారు. ఈవీఎం లను మూడంచెల భద్రతా ఏర్పాట్ల మధ్య భద్రపరచడం జరుగుతుందన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద కేంద్ర పారా మిలట్రీ భద్రతా బలగాలు భద్రతలో ఉంటాయన్నారు. రెండవ అంచెలో రాష్ట్ర రిజర్వ్ భద్రతా దళాలు, మూడవ అంచెలో స్థానిక పోలీస్ ఫోర్స్ భద్రత అందిస్తాయన్నారు. ఈవీఎం లను పోలింగ్ సిబ్బంది, పోలింగ్ ఏజెంట్లు, వివిధ రాజకీయ ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచి, వారి సమక్షంలో స్ట్రాంగ్ రూంలకు సీళ్లు వేసి కేంద్ర భద్రతా బలగాలకు అప్పగించడం జరుగుతుందన్నారు. ఈవిఎంల భద్రతను, స్ట్రాంగ్ రూమ్ ల సీళ్లను తాను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటామన్నారు. అదేవిధంగా వివిధ పార్టీల ప్రతినిధులు కూడా పరిశీలించవచ్చున్నారు. జూన్ 4వ తేదీన ఏలూరు లోని సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ లో ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు కృష్ణకాంత్ పాఠక్, ఎస్. ఏ రామన్ , జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి ,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఐ టిడి ఏ పిఓ యం.సూర్య తేజ ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందిపై
# లాఠీచార్జి అన్యాయం

**- ఉద్యోగ ఉపద్యాయుల ఆత్మగౌరవం కు భంగం కలిగించే చర్య**

**- రెమ్యూనరేషన్ చెల్లింపు లో తేడా లేకుండా చూడాలి**

**- ఎన్నికల డ్యూటీ సర్టిఫికెట్ అందరికి అందేలా చూడాలి**




**జగిత్యాల** భారతదేశ పద్దెనిమిదవ పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ లో లాఠీచార్జి చేయడం దారుణమని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారి గంగధారి మహేష్, సర్వ సతీశ్ ,గొల్లపల్లి మహేష్ గౌడ్ లు సంయుక్తంగా మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులపై లాఠీచార్జి చెయ్యడం అనేది ఓడ ఎక్కేదాక ఓడ మల్లన్న ఓడ దిగాక బోడి మల్లన్న అనే సామెత ను నిజం చేసినట్లు గా ఉందని ఎన్నో వ్యయప్రయసాలను ఇబ్బందులను ఎదుర్కొని 1951 సంవత్సరం నుండి నేటి వరకు ప్రతి ఎన్నికల ను విజయవంతం చేయుట లో ఉద్యోగ,ఉపాధ్యాయుల కృషిని అభినందించాల్సిన చోట లాఠీలతో దెబ్బలు కొట్టించడం దారుణం అని చర్యగా ఆయన అభివర్ణించారు. వెంటనే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జరిగిన సంఘటన పై విచారణ చేసి బాధ్యులైన వారి పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల విధులు నిర్వహించిన వారికి ఒకే విధమైన రెమ్యూనరేషన్ చెల్లింపు లో జరిగిన పొరపాట్ల ను సరిచేయలని,సిబ్బంది అందరికి డ్యూటీ సర్టిఫికెట్ అందేలా చూడాలని,అలాగే భవిష్యత్ లో ఎన్నికల నిర్వహణ ఎలా ఉంటే బాగుంటుందని ప్రస్తుతం జరిగిన ఎన్నికల సమయంలో జరిగిన పొరపాట్ల పై అన్ని స్థాయిలోని సిబ్బంది తో సమీక్ష చెయ్యాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్,బోగ శ్రీనివాస్, జనార్దన్,విరబత్తిని శ్రీనివాస్, బండారి సతీశ్,వంశీ, రవి,సుధాకర్, శంకర్,సాయిరెడ్డి,అభయ్ రాజ్,శ్రీనివాస్,విజయ్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం సేకరణలో మిల్లర్ల దోపిడీ

**- వెంటనే అరికట్టాలన్న రైతుసంఘం**

**ఖమ్మం :** యాసంగి ధాన్యంలో మిల్లర్ల దోపిడీని నియంత్రించాలని తెలంగాణ రైతుసంఘం డిమాండ్ చేసింది. రైకొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించాలని కోరుతున్నారు. మంత్రి, ఎమ్మెల్యేలు కనీసం రెండురోజులు మిల్లుల వద్ద కూర్చోని ధాన్యం దిగుమతి వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని, మిల్లర్ల దోపిడీని నియంత్రించి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. క్వింటా ఒక్కింటికి పదికిలోల ధాన్యం అక్రమ కటింగ్ చేస్తున్న మిల్లర్లను నియంత్రించాలని, ధాన్యం దిగుమతి చేసుకుంటున్న మిల్లుల వద్ద జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. యాసంగి సీజన్ వరిధాన్యం కొనుగోలు సందర్భంగా ఒక్క కేజీ కూడా మిల్లర్లు కటింగ్ లేకుండా రైతుల నుంచి ధాన్యం దిగుమతి చేసుకుంటారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు బాధ్యత తీసుకుంటామని చేసిన ప్రకటనలు ఆచరణలో మచ్చుకు కూడా కన్పించటం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తేమశాతం పరిశీలించి అధికారులు ధ్రువీకరణ చేసిన తర్వాత రైతుకు ఎగుమతి, దిగుమతితో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆమేరకు రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ ప్రకటించినప్పటికీ మిల్లర్లు మాత్రం క్వింటా ఒక్కింటికి పదికిలోల కటింగ్ అంగీకరించిన రైతుల ధాన్యాన్ని మాత్రమే దిగుమతి చేసుకొనేందుకు ముందుకొస్తున్నారని ఆక్షేపించారు.

# మొక్కజొన్న ధరల్లో పతనం

**హైదరాబాద్ :** మొక్కజొన్న ధరల పతనంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. నాలుగు రోజులుగా వాతావరణంలో వచ్చిన మార్పులను అవకాశంగా మలుచుకున్న దళారులు ధరలను తగ్గిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రబీ సీజన్లో పండిన మొక్కజొన్న క్వింటా ధర రూ. 2250 లకు మొదట్లో కొనుగోలు చేశారు.
ఆ తరువాత క్రమేణా ధరలను అమాంతం తగ్గించారు. గాలి దూమారం వస్తుండటంతో రైతులు మొక్కజొన్నను కల్లాలో పోగు చేయడం వాటి పై టార్పలిన్ పట్టాలు కప్పుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. వ్యాపారులు రైతులలో నెలకొన్న ఆందోళనను ఆసరాగా చేసుకొని తగ్గించి కొనడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తూకంలో కూడ మోసాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 120 కేజీలకు 2 కేజీల 400 గ్రాములు అదనంగా తరుగు తీయడంతో తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. మొక్కజొన్న అధిక దిగుబడి సాధించినా ధరల తగ్గుదలతో పాటు తరుగు వలన నష్టం జరుగుతుందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అపర భగీరధుడు సర్ ఆర్ధర్ కాటన్

## - నేడు ఆయన జయంతి

మానవ జాతి వికాసానికి సృష్టి అందించిన వరప్రసాదమే సర్ ఆర్ధ్ కాటన్. మదరాసు రాష్ట్రంలో వారు అమలు చేసిన నీటి పారుదల పనులు అద్వితీయమైన విజయాలు సాధించాయి. సర్ ఆర్థర్ కాటన్ దూరదృష్టి, సునిశిత మేధాశక్తి అమోఘం, అద్వితీయం. దక్షిణ భారతావనిలో ఎన్నో నీటి పారుదల రూపకల్పన చేసిన అన్న దాత సర్ ఆర్ధర్ కాటన్ ను ప్రభుత్వం సముచితంగా అనేక బిరుదులతో సన్మానించింది. 1803 మే 15వ తేది కాటన్ జన్మించారు. కుటుంబంలో అందరికంటే తల్లి వ్యక్తిత్వ ప్రభావం ఆయనపై పడింది. కాటన్ చిన్నతనం నుంచి మనో వికాసానికి సాహసానికి, ధైర్యానికి, దీక్షకు మారుపేరు. తల్లి ఇచ్చిన శిక్షణ కాటన్ కి ఎంతో ఉపక రించింది. 15 ఏళ్ళ ప్రాయంలో ఇండియాకు వెళ్ళడానికి స్కాలర్ షిప్ పొందారు. 1819 సం?? నికి ఆర్థర్ కాటన్ జాగ్రత్తగా చదువుకొని మంచి క్రమశిక్షణతో మెలిగి అది స్కాంబి లో చక్కగా విద్యనభ్యసించి ఏ పరీక్షకు హాజరు కాకుండానే రాయల్ ఇంజనీర్ సర్టిఫికేట్ ఆధారంగా ఉద్యోగం సంపాదించారు. 1821 లో 18 సం?? ప్రాయంలో ఇండియాలో ఉద్యోగంలో నియమింపబడ్డారు. 1822 సం??లో అనేక జిల్లాల్లోని చెరువు మరమత్తు పనులను పర్యవేక్షించే పనిని అప్పగించారు. 1824 సం?? వరకు ఈవిధంగా పనిచేసి మద్రాసు దక్షిణాన కొన్ని మైళ్ళ దూరంతో వున్న మిలిటరీ స్థావరమైన ధామస్ మౌంట్ దగ్గర భవనాలు నిర్మించడానికి నియమించబడిరి. ఎనిమిదేళ్ళ సర్వీసు అయిన తర్వాత కెప్టెన్ ర్యాంక్ కు ఎదగారు. ఆయల కృషి వల్ల తంజావూరు జిల్లాలోని అనే నిర్మాణపు పనులు పూర్తి అయి రాష్ట్రంతో సంపన్న జిల్లా గా మారింది. 1828 – 29 సం?? లలో అనేక ప్రణాళికలకు రూపకల్పన చేశారు. తరువాత అనారోగ్య కారణాలవల్ల ఇంగ్లాండు తిరిగి వెళ్ళనలసి వచ్చింది. 1832 లో తిరిగి ఉద్యోగంలో ప్రవేశించారు. శక్తికి మించిన శ్రమ చేయడం వల్ల తరచు అనారోగ్యానికి గురయ్యేవారు. ఈసారి ఆస్ట్రేలియాకు వెళ్ళవలసి వచ్చింది. అక్కడ వుండగా ఒక ధనవంతుని కుమార్తె ఎలిజబెత్ ని ప్రేమించి వివాహమాడారి. 1841 సం?? లో అక్టోబరు 10వ తేదీన వీరి వివాహం జరిగింది. తరువాత తిరిగి టాస్మోనియా వెళ్ళారు. ఆ సమయంలో రాజమండ్రి జిల్లా పరిస్తితి అద్వాన్నంగా ఉండేది. గోదావరి తో పారే నీటిని వినియోగించి ఆ భూములను సస్యశ్యామలం చేయటం జరిగింది. అప్పటినుంచీ రాజమండ్రి జిల్లా గోదావరి జిల్లా గా పేరు గాంచింది. గోదావరి నదిపై 12 లక్షల ఎకరాల సాగుకు ఉపయోగపడే ఒక ఆనకట్ట నిర్మించబడింది. ఈ ఆనకట నిర్మాణం ద్వారా ఆయన కన్న కలలు నిజమయ్యాయి. కాల్వలు తరువాత కాల్వలు, పిల్లకాత్వతు, పంట కాల్వలు త్రవ్వడం జరిగింది. 1841 నుండి 45 సం??లు నీటి పారుదల పధకాల అమలుకై ఆయన నిర్విరామ కృషి చేశారు. 1881 వ సం??లో ప్రచురించిన "వీలున్నచోట నీటి పారుదలకు కాల్వలను ఏర్పాటు చేయాలి. వర్షపు నీరు, బావి నీరు, ఇతర విధానాల ద్వారా లభించే నీటి కన్నా భూమిని సారవంతం చేసే ఎరువు గల్గిన నీటుని పొలాలలకు కాల్వల దారా పారించవచ్చును. "ఒక చోటినుండి ఇంకొక చోటికి ఉత్పత్తులను కారు చౌక ఎగుమతి చేయడానికి నీటి కంటే మరొక ఉత్తమ సాధనం లేదు. ఆ కారణంగా నీటి పారుదల కాల్వలను స్టీమ్ బోట్ లు తిరగడానికి వాలుగా నౌకాయాన సౌకర్యాలు కల్పించారు. ధవళేశ్వరం ఆలకట్ట నిర్మాణంలో సర్ ఆర్ధర్ కాటన్ చూపిన ప్రతి భాపాటవాలు నేటికి మరువలేనివి. ఈ బ్యారేజి నిర్మాణం వల్ల గోదావరి డెల్టాలో 13,75,000 టన్నులు, ధాన్యము, 16,38,000 చెరుకు, 34,000 టన్నుల పప్పు ధాన్యము, చిరుధాన్యాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ వ్యారేజి నిడిని 3.6. కి.మీ. దేశంతో కెల్ల అతి పెద్దదైల ధవళేశ్వరం బ్యారేజి సర్ ఆర్ధర్ కాటన్ బ్యారేజిగా పిలువ బడుతున్నది. ఇండియాలో పబ్లిక్ వర్క్స్ అనే పుస్తకాన్ని కూడా ఆయన రాసారు. మానవ జాతి మహోదయానికి ఇంజనీరుగా రచయితగా ఆలోచలా పరులుగా శ్రీ కాటన్ చేసిన కృషి చిరస్మరణీయమైంది. ఆయన పేదరిక నిర్మూలనకు కరువు నివారణకు అనేక నీటి పధకాలు అమలు చేసి చరిత్ర ప్రసిద్ధుడైయాడు. ఎన్ని పనులు చేసినా ఆయన సామాన్యుడే. ధర్మాన్ని నిర్వర్తించాడు. అభివృద్ధే ఆయన ఆదర్శం. అందుకే ఆయనను అన్నదాతగా పిలిచేవారు. ప్రజల హృదయాలలో శాశ్విత స్థానాన్ని ఏర్పరచుకొని 1899 జులై 24వ తేది పరమపదించారు.

# హోర్డింగ్ కూలి 14 మంది మృతి

**ముంబాయి** ముంబాయి గాలి వాన బీభత్సం సృష్టించింది. గాలి వాన జోరుకు ఒక భారీ హోర్డింగ్ కుప్పకూలింది. ముంబై ఘట్కోపర్లోని చెద్దానగర్ జంక్షన్లో ఘటన జరిగింది. 100 అడుగుల ఎత్తైన హోర్డింగ్ పెట్రోల్ బంక్పై కూలింది. – ఈ ఘటనలో 14మంది మృతి చెందగా 74మందికి గాయాలు అయ్యాయి. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఘటనలో పలు కార్లు, వాహనాలు ధ్వంసమయ్యాయి. మృతుల కుటుంబాలకు ఐదు లక్షల పరిహారం మహరాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఘటనలో అప్రమత్తమయని అధికారులు నగరంలోని అన్ని హోర్డింగ్ ల ను పరిశీలిస్తున్నారు

## విజయవాడ-హైదరాబాద్ హైవేపై భారీ ట్రాఫిక్ జామ్



**నల్గొండ** విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా రద్దీ నెలకొంది. ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి ఏపీకి వెళ్లినవారంతా తిరుగు పయనమయ్యారు. దీంతో చౌటుప్పల్ వద్దనున్న పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఏపీతో పాటు కోదాడ, ఖమ్మం నుంచి ఓటర్లు అధిక సంఖ్యలో హైదరాబాద్ వస్తున్నారు. కాగా శని, ఆదివారం హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు రహదారి కిక్కిరిసిపోయిన విషయం తెలిసిందే.

# మాదల గ్రామంలో ఘర్షణ

**పల్నాడు** పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలో అర్ధరాత్రి టిడిపి,వైసిపి కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. కరెంటు తీసేసి రాళ్లతో పెట్రోల్ బాంబులతో విధ్వంసం సృష్టించారు గ్రామస్తులు. పోలింగ్ ముగిసిన కూడా గ్రామంలో యుద్ధ వాతావరణం నెలకొంది. పెద్ద పెద్ద బండరాళ్లతో సీసాలతో దాడులకు ఇరువర్గాలు తెగబడ్డారు. దాంతో ప్రజలు భయాందోళనకు గురైయారు. పోలీసులు రంగ ప్రవేశం చేసినా కూడా పోలీస్ వాహనాల పై రాళు రువ్వారు ఆందోళనకారులు. గ్రామంలో ఎప్పుడు ఎన్నడు లేని విధంగా రెండు వర్గాలు దాడులకు తెగబడటంతో ఒక్కసారిగా గ్రామ రూపురేఖలు మారిపోయాయి. అర్ధరాత్రి గ్రామంలో ఏం జరుగుతుందో ఏమోనని ప్రజలు బిక్కుబిక్కు మంటున్నారు.

# కాంగ్రెస్‌లోకి 5గురు బీజేపీ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ సమిష్టి కృషితో తెలంగాణలో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి. హైదరాబాద్ గాంధీ భవన్?లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత లక్ష్మణ్ పై మండిపడ్డారు. ఏ రాజకీయ పార్టీకి ఇబ్బంది లేకుండా తమ ప్రభుత్వం వ్యవహారించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నికల్లో అధికారన్ని వాడుకొని ఇతర పార్టీలను ఇబ్బందికి గురిచేశాయన్నారు. లక్ష్మణ్ తమ పార్టీ నేతలని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారన్న దానిపై పండితుడు లాగా జాతకాలు చెప్తున్నారని ఎద్దేవా చేశారు. అయన కామెంట్స్ ప్రజలను కన్ఫ్యూజ్ చేసేలా ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్?కు ఈ ఎన్నికల్లో కూడా క్లియర్ మెజారిటీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీలను కూడా పార్టీ నెరవేరుస్తుందని చెప్పారు. తమ పాలనలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. మీరు ఇచ్చిన హామీలు ఏమయ్యాయో చెప్పండి ముందు అని బీజేపీని విమర్శించారు.భారతదేశంలో యువతకు లక్షల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసింది బీజేపీ కాదా అని ప్రశ్నించారు. రూ.15 లక్షలు పేద వాడి అకౌంట్?లో వేస్తా అన్నారు ఏమైందని నిలదీశారు. చెప్పింది చేయకుండా తప్పించుకునే దాంట్లో మీకు సాటి ఎవరూ రారన్నారు.

ఏమైనా మాట్లాడితే దేవుడు పేరు చెబుతారని ఫైర్ అయ్యారు. మోసం అంటే తెలియని కుటుంబం గాంధీ కుటుంబం అని హామీలపై డిబేట్ కి వస్తారా అని సవాల్ విసిరారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం 5 సంవత్సరాలు ఎలాంటి డోకా లేకుండా నడుస్తుందన్నారు. కాంగ్రెస్?లో బీఆర్ఎస్ విలీనం అంటున్నారు.. కేసీఆర్?కి అంత అవసరం ఏమొచ్చిందని అడిగారు. లక్ష్మణ్ మాటలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నట్లు ఉన్నాయని చురకలు అంటించారు. బీజేపీ నుండి కూడా కాంగ్రెస్ పార్టీలోకి 5 మంది వస్తారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే బీఆర్ఎస్ నుండి 20మంది ఎమ్మెల్యేలు తమ పార్టీలో చేరతారని చెప్పారు. దీంతో తమ బలం 90కి పెరుగుతుందని తమ ప్రభుత్వానికి ఎలాంటి డోకా ఉండదని స్పష్టం చేశారు.

# గురుకుల పాఠశాలలో వృధా నీరు రాకుండా చర్యలు

**- మిషన్ భగీరథ సాంకేతిక లోపాలను సరిదిద్దుకోవాలి - అదనపు నీటిని వన్యప్రాణుల కోసం కేటాయించేందుకు ప్రణాళిక**

**- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" - కమ్మదనం గురుకుల పాఠశాలతో పాటు మిషన్ భగీరథ సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే**

**షాద్ నగర్** మిషన్ భగీరథ వృధా నీటితో పాటు వర్షాలు పడ్డ సమయంలో వస్తున్న ప్రవాహంతో కమ్మదనం గురుకుల పాఠశాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అలా జరగకుండా ప్రత్యామ్నాయ చర్యలు వెంటనే తీసుకుంటామని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" స్పష్టం చేశారు. ఫరూక్ నగర్ మండలం కమ్మదనం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యాలత తదితర విద్యార్థులు తమ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తెచ్చారు. దీంతో ఎమ్మెల్యే శంకర్ వెంటనే స్పందించారు. మంగళవారం స్థానిక కమ్మదనం గురుకుల పాఠశాలను అలాగే భగీరథ వాటర్ ప్లాంట్ ను సందర్శించారు. మిషన్ భగీరథకు సరఫరా అవుతున్న నీటి విషయంలో సాంకేతిక లోపాలతో నీరు వృధాగా పాఠశాలల్లోకి వస్తుందని ఆ సమయంలో సిబ్బంది ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడంతో నీరంతా గురుకుల పాఠశాలలోకి ప్రవేశిస్తుందని పాఠశాల ప్రిన్సిపల్ విద్యాలత తెలిపారు. అయితే అదే సమయంలో వర్షాలు పడ్డప్పుడు కూడా నీరు పాఠశాలల్లోకి చేరుతుండడంతో పాఠశాల క్రీడా ప్రాంగణంతో పాటు విద్యార్థుల తరగతి గదులలోకి కూడా నీరు చేరుతుందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ వృధా నీరు రాకుండా తమ గురుకుల పాఠశాలలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ ను ప్రిన్సిపాల్ విద్యాలత వేడుకున్నారు.



### ప్రత్యామ్నాయ మార్గాలు చూద్దాం

గురుకుల పాఠశాలలో వర్షం నీటితో పాటు మిషన్ భగీరథ నీటి సమస్య పాఠశాల విద్యార్థులకు అనేక సమస్యలు ఏర్పడుతున్న విషయమై ఎమ్మెల్యే శంకర్ మిషన్ భగీరథ ఈఈ నాగేశ్వరరావు, డిఈ సందీప్, ఏఈ రూప తదితర అధికారులతో సంఘటన స్థలంలో పిలిచి మాట్లాడారు. ఈ సమస్యను అధిగమించాలని గురుకుల పాఠశాలకు వస్తున్న వృధా నీరు రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల లోతట్టుగా ఉండటం వల్ల వర్షం నీరు వస్తుందని దీనిని మళ్లించేందుకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వన్యప్రాణులకు ఈ వృధా నీరు అవసరమయ్యేలా తాగడానికి ఈ నీరు జంతువులకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ నీరు పాఠశాలకు రాకుండా ఇతర స్థలానికి మళ్ళించి అక్కడ ఒక నాలుగు ఎకరాల వరకు స్థలం చూసి ఆ నీటిని అందులో మళ్లించాలని అధికారులకు చెప్పారు. అయితే ఈ విషయమై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడతానని ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకొని ఈ సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్మదనం గురుకుల హెచ్ఎం విద్యాలత, మిషన్ భగీరథ ఈఈ నాగేశ్వరరావు, డిఈ సందీప్, ఏఈ రూప, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాబర్ అలీ ఖాన్, కమ్మదనం ఎంపీటీసీ బొమ్మ అరుణ అంజయ్య గౌడ్, దేవగిరి నవీన్, లింగారెడ్డిగూడెం అశోక్, చందు, రాజు, రాఘవేందర్, శ్రీశైలం, యాదయ్య తదితరులు ఉన్నారు..

# పులివెందులలో ఫ్రీ అండ్ ఫెయిర్ పోలింగ్

**కడప** పులివెందుల లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి మీడియా సమావేశం నిర్వహించారు. అయన ఆయన మాట్లాడుతూ పులివెందులలో స్వేచ్ఛయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఓటర్లు కూడా ఓట్లు తమకు వేస్తున్నారని స్వచ్ఛందంగా మద్దతు తెలిపారని అన్నారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, అందరూ తమకే మద్దతు తెలిపారన్నారు. పులివెందుల ఎప్పుడు జరగని విధంగా ఫ్రీ అండ్ ఫెయిర్ పోలింగ్ జరిగిందని అన్నారు.

పోలీసులు వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉంటాడనే ఉద్దేశంతో పోలీసు వ్యవస్థ వారికి అనుకూలంగా పని చేశారని అన్నారు. మా ఏజెంట్లను ప్రభావితం పెడుతుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని అన్నారు. పులివెందులలో 20 కి పైగా బూతుల లో ఎమ్మెల్యే ఓటు టిడిపికి వేసుకొండి ... ఎంపీ ఓటు వైసీపీ కి వేసుకుంటామని కొంతమంది ఏజెంట్లు ప్రలోభ పెట్టడం జరిగిందని అన్నారు. షర్మిలమ్మ గెలుస్తుంది అనే ఉద్దేశంతోనే ఎంపీ ఓటు వైసీపీకి వేసుకుంటామని అన్నార అని ప్రశ్నించారు. కొన్ని సంక్షేమ పథకాలకు ఎలక్షన్ల ముందు డబ్బులు వేయాలని చూసారని ఎలక్షన్ కమిషన్ అడ్డంకుల వల్ల వేయలేకపోయారని, ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఎలక్షన్లు అయిపోయిందని, ఇప్పుడు రెండు మూడు రోజుల్లో ఆ డబ్బులు మొత్తం వేయాలని అప్పుడు వారికి నిజాయితీ ఉన్నట్లు ఒప్పుకోవచ్చని అన్నారు. సివిస్ ని అడ్డం పెట్టుకొని వాళ్ళ కాంట్రాక్టర్లకు ఆ డబ్బులు వేసుకుంటారని అన్నారు. ప్రజలకైతే ఆ డబ్బులు వేయరని అనుకుంటుమన్నరు.

# 12 నుంచి 14 స్థానాలు కాంగ్రెస్ కే

పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో 12 నుంచి 14 స్థానాలు కాంగ్రెస్ గెలుచుకోబోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ , రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మీడియా సమావేశానికి ముందు మంత్రి శ్రీధర్ బాబు స్వ గ్రామమైన మంథని మండలం ధన్వాడలో వివిధ దేవాలయాల మూడో వార్షికోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనం స్వీకరించారు.మిత్రుడు శ్రీధర్ బాబు ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాం ధన్వాడలో పర్యటనతో ఈరోజు ధన్యమైందని డిప్యూటీ సీఎం తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సాధారణ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఎండ వేడిని లెక్కచేయకుండా తీవ్రంగా శ్రమించారు వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని, దేశ సంపదను, రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఎన్నికల్లో దేశ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వారికి కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రపంచంలో అతిపెద్ద లౌకికదేశంగా భారతదేశ అన్ని నిలబెట్టేందుకు యువ నేత రాహుల్ గాంధీ తీవ్రంగా శ్రమించారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర, మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు బస్సు యాత్ర చేసిన విషయాన్ని ఆయన వివరించారు.ఎన్నికల ఫలితాల తదుపరి రాహుల్ గాంధీ సుదీర్ఘ పోరాట ఫలితాలు కనిపిస్తాయి అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తుంది దేశ సంపద ప్రజలకు పంచుతుంది , ఆర్థిక, సామాజిక, భావజాలాన్ని కోల్పోయిన బిజెపి వారి మీద వారికి నమ్మకం లేక ఇతర అంశాలను జొప్పిస్తున్నారు . అయినప్పటికీ ప్రజలు నిలబడి ఇండియా కూటమిని గెలిపించబోతున్నారని తెలిపారు.

# పోలింగ్‌లో పాల్గొన్న ప్రతి ఒక్క ఓటరు మహాశయులందరికీ వందనాలు

**- మచిలీపట్నం చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో పోలింగ్ జరిగింది**

**మచిలీపట్నం** 83% మేర ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఓ శుభపరిణామమని కూటమి అభ్యర్థి కొల్లు రవీంద్ర అన్నారు. ఇంత పెద్ద ఎత్తున పోలింగ్ జరిగిందంటే అదంతా జగన్ మీద, స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే పేర్ని నాని మీద ఉన్న వ్యతిరేకత వల్లే. పోలింగ్ ప్రారంభ సమయానికి గంట ముందు నుంచే ప్రజలు ఓటు వేసేందుకు బూత్ లకు వచ్చారు. కొన్ని చోట్ల అర్ధరాత్రి 2గంటల వరకు పోలింగ్ జరిగినా ఓపికతో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కూటమికి ఓటు వేయాలన్న కసి ప్రజల్లో కనిపించింది. పోలింగ్ కేంద్రాల్లో వసతులు లేకపోయినా మహిళా ఓటర్లు పట్టుదలతో ఓటు వేశారు. దేశ విదేశాల్లో ఉన్న వాళ్లు లక్షలు ఖర్చు పెట్టుకుని ఓటు వేసేందుకు రావడమే కాకుండా పది మందిని ప్రభావితం చేశారు. కటకం విజయం అనే ఎన్నారై వా నుంచి వచ్చి తమ గెలుపుకు కృషి చేసి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరం.సుదూర ప్రాంతాల్లో ఉంటున్న సుమారు 5వేల మంది ఓటు వేసేందుకు రావడం అభినందనీయం. పోలింగ్ శాతం తగ్గించడం కోసం పేర్ని నాని తన అనుచరులతో ఉదయం నుండి రెచ్చగొట్టే కార్యక్రమాలు చేయించారు. చాలా చోట్ల టీడీపీ, జనసేన నేతలపై దాడులకు దిగారు. పోలింగ్ రోజున కూడా పేర్ని నాని కుమారుడు గంజాయి బ్యాచ్ తో అల్లర్లు చేసేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. కానీ పేర్ని నాని కుట్రలు, కుతంత్రాలన్నీ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ముందు ఫెయిల్ అయిపోయాయి. ప్రజలు స్వచ్ఛమైన తీర్పు ఇచ్చారు.. ఆ తీర్పు కోసం జూన్ 4వ తేదీ వరకు వేచి చూడాల్సిందే. ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా వాటికి లొంగకుండా పని చేసి ప్రతి కార్యకర్తకి నా అభినందనలు. రక్తం కారుతున్న పేర్ని నానికి ధీటుగా నిలబడి పోరాడిన కార్యకర్తల రుణాన్ని తీర్చుకోలేను. ప్రతి కార్యకర్తకు అండగా నిలబడతానని అన్నారు. వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ మచిలీపట్నంలో పేర్ని నాని కుటుంబాన్ని ఓడించాలన్న కసి ప్రజల్లో కనిపించింది. అంత కసికి కారణం పేర్ని నాని కుటుంబం చేసిన అరాచకాలే. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలింగ్ శాతం పెరిగింది. మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో 83% పైబడి ఓట్లు పోలయ్యాయని అన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ల సీలింగ్ ప్రక్రియ

**అనంతపురం** అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో సాధారణ ఎన్నికల దృష్ట్యా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కోసం ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములలో పోల్డ్ ఈవీఎం లను భద్రపరిచి సీలింగ్ వేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ తో కలిసి గుంతకల్లు, తాడిపత్రి, సింగనమల, అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్ సింగ్ పాల్గొన్నారు. అనంతపురం పార్లమెంటు, అనంతపురం అర్బన్, ఉరవకొండ, సింగనమల, రాయదుర్గం, కళ్యాణదుర్గం, తాడిపత్రి, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గంలకు సంబంధించి స్ట్రాంగ్ రూములలో కొనసాగుతున్న సీలింగ్ వేసే ప్రక్రియ నిర్వహించడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.. గ్రామస్తుల అందోళన

**విజయవాడ** కృష్ణా: పమిడిముక్కల (మ) మేడూరులో సోమవారం ఆర్టీసీ బస్సు కిందపడి మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ రోడ్డు లో మేడూరు గ్రామస్తులు నిరసన తెలిపారు. గోర్కి పూడి నాగభూషణం (51) ఆర్టీసీ బస్సు కిందపడి మృతి చెందాడు. నిన్నే బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేశామని పమిడిముక్కల ఎస్సై చెబుతున్నారు

# కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం

**హైదరాబాద్ :** త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని రాజ్యసభ సభ్యులు కే. లక్ష్మణ్ అన్నారు. కారు పని అయిపోయిందని విమర్శించారు. జాకీ పెట్టిన లేపినా కారు లేచే ప్రసక్తే లేదని చెప్పారు. భవిష్యత్ అంత బీజేపీ దేనని ప్రజలంతా బీజేపీవైపే చూస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీల కంటే ఎక్కువ సీట్లు బీజేపీకే వస్తాయని తెలిపారు.నాలుగు విడతల్లోనే బీజేపీ మెజారిటీ సాధించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతి పక్ష హోదా కూడా దక్కుతుందో లేదో చూడాలని కే. లక్ష్మణ్ అన్నారు. రేవంత్ రెడ్డిని ప్రజలు నమ్మండం లేదని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారని ఆరోపించారు. కేవలం ఓట్ల కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని లక్ష్మణ్ తెలిపారు.

# మావోయిస్టు ప్రాంతాల్లో పూర్తయిన ఎన్నికలు

**- ఊపిరిపీల్చుకున్న అధికారులు**

**హైదరాబాద్ :** మావోయిస్టుల ఇలాకాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మావోయిస్టులు ఎన్నికల బహిష్కరణ హెచ్చరికలను లెక్కచేయకుండా ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లో ఓటింగ్ సరళి సజావుగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుండి 4 గంటల వరకు సాగిన పోలింగ్ ప్రక్రియలో ఏజెన్సీ ప్రాంత వాసులు తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకున్నారు. వరంగల్, జనగాం లో చిన్న చిన్న సంఘటనలు జరిగాయి. కానీ ఏజెన్సీ ప్రాంతంలో చిన్న వివాదానికి తావులేకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

మావోయిస్టుల హెచ్చరికలను లెక్కచేయకుండా పోలింగ్ లో పాల్గొన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడం ఎన్నికలు బహిష్కరించాలనే హెచ్చరికలతో రాష్ట్ర పోలీసుల తోపాటు కేంద్ర బలగాలతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు పోలీస్ అధికారులు. ఓటర్లు పెద్ద సంఖ్యలో ఓటుహక్కు వినియోగించుకోవడంలో 65 శాతం పోలింగ్ నమోదైంది.ఇక మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో మహబూబాబాద్, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గాలు తప్ప మిగితా ఐదు అసెంబ్లీకి నియోజకవర్గాలు భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, ఇల్లంద, ములుగు, నర్సంపేట పూర్తిగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు. దీంతో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఖమ్మం జిల్లా ఎస్పీ ల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మావోయిస్టుల హెచ్చరికలతోపాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. దీంతో ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలను ఎన్నికలను బహిష్కరించాలనే హెచ్చరికలను లెక్కచేయకుండా గిరిజనులు కిలోమీటర్ల మేర కాలీ నడకన వచ్చి ఓటు వేశారు. ములుగు నియోజకవర్గంలో 67.92 శాతం, పినపాక నియోజకవర్గంలో 65.91శాతం, ఇల్లందు నియోజకవర్గంలో 69.11 శాతం, భద్రాచలం నియోజకవర్గంలో 64.72 శాతం పోలింగ్ నమోదైంది.మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ సజావుగా జరగడంతో పాటు అధిక శాతం పోలింగ్ నమోదు కావడంతో పోలీస్ ఊపిరి పీల్చుకున్నారు. భద్రాచలం, ములుగు సరిహద్దు ప్రాంతం చత్తీస్గడ్, మహారాష్ట్ర లో రెండు నెలలుగా వరుస ఎన్ కౌంటర్ లలో మావోయిస్టులు పదుల సంఖ్యలో మృతి చెందారు. మావోల నుండి ప్రతీకార చర్యల నేపత్యంతోపాటు మావోయిస్టులు ఎన్నికలు బహిష్కరించాలని హెచ్చరించడంతో ఈ క్షణంలో ఏం జరుగుతుందోనని పోలీసులు ఆందోళనకు గురయ్యారు. కానీ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరిపించుకున్నారు.

## కొండ గంగమ్మ ఆలయ ఇఓ కార్యాలయంపై పిడుగు

**చిత్తూరు** చిత్తూరు జిల్లా పుంగనూరులోని శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయ సమీపంలో ఆలయ ఇఓ కార్యాలయంపై పిడుగు పడిన ప్రమాదంలో లక్షల్లో ఆస్తి నష్టం వాటిల్లింది. పిడుగుపాటుకు ఈ. ఓ కార్యాలయంలో మంటలు చెలరేగాయి. మంటలు అధికంగా వ్యాపించడంతో ఈ.ఓ కార్యాలయంలో ఫర్నీచర్, కంప్యూటర్లు.కాలిపోయాయి.

## ఆలయంలో చోరీ



**వికారాబాద్** వికారాబాద్ జిల్లా యాలాల మండలం జుంటుపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన జుంటుపల్లి సీతారామ లయ దేవాలయ ఆవరణలోని ఆంజనేయ దేవాలయంలో చోరీ జరిగింది.దుండగులు హుండీ తాళం పగలగొట్టి హుండీ లోని నగదు ఆంజనేయుని వెండి కిరీటం ను అపహరించారు. ఈ దేవాలయంలో వరుస దొంగతనల సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు.

## భార్య హంతకుడిపై హత్యాయత్నం

**అమలాపురం** అమలాపురం పట్టణంలోని మోబర్లీపేట వద్ద మంగా బాలయోగిపై కోంద్రు కోటేశ్వరరావు హత్యాయత్నం చేసాడు. స్థానికులు అడ్డుకోవడంతో మంగం బాలయోగి, ఆయన మనవరాలు చొప్పెల గుణశ్రీ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. హత్యాయత్నాకి పాల్పడిన కోంద్రు కోటేశ్వరరావుకు స్థానికులు దేహశుద్ధి చేసారు. కొంతకాలంగా సమనస గ్రామానికి చెందిన కోంద్రు వెంకటేశ్వరరావు, మంగా బాలయోగి కుటుంబాల మధ్య సరిహద్దు వివాదం నడుస్తోంది. గతంలో కోంద్రు వెంకటేశ్వరరావు భార్యను అమలాపురం కాటన్ పార్కు రోడ్డులో మంగా బాలయోగి హతమార్చాడు. పోలీసులు క్షతగాత్రులను అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

## బద్వేల్ అసెంబ్లీ కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్యకు బయనపల్లె యూత్ ముందస్తు అభినందనలు



**బద్వేలు** బద్వేలు అసెంబ్లీ కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్యకు బయనపల్లె పంచాయతీ యూత్ ముందస్తు అభినందనలు తెలిపింది మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పంచాయతీ మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కలిసి రోశయ్యకు అభినందనలు తెలిపారుకూటమి అభ్యర్థి రోశయ్య విజయం కోసం వీరంతా గత కొంతకాలంగా ఎంతో కష్టపడ్డారు సోమవారం జరిగిన పోలింగ్లో ఓటర్లను సమీకరించడంలో వీరంతా కీలక పాత్ర పోషించారు దొంగ ఓట్లు పడకుండా కట్టడి చేశారు గతంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్య పంచాయతీలో రెండు మూడు సార్లు ఎన్నికల ప్రచారం చేశారు అప్పుడు కూడా వీరంతా ముందు ఉండి నడిపించారుబొజ్జ రోశయ్య ఎన్నికల్లో తప్పకుండా గెలుస్తారని మీరు ఎంతో నమ్మకం పెట్టుకున్నారు ఇదే విషయాన్ని వీరంతా వారికి చెప్పడం జరిగింది విజయం తప్పదని ఈ విషయంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదని పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో ఓటర్లంతా కమలం గుర్తుపై ఓట్లు వేసినట్లు వారు ఆయనకు తెలిపారు బొజ్జ రోశయ్యకు అభినందనలు తెలిపిన వారిలో పిల్లి భాస్కర్ బాబు భాస్కర్ రెడ్డి సురేష్ నాగ సుబ్బారెడ్డి వెంకట సుబ్బారెడ్డి బత్తల రవి రామచంద్ర మనీ రాజేష్ సుమంత్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు

## గుడివాడలో ప్రజలను ఆకర్షిస్తున్న ప్రకటన




**గుడివాడ** గుడివాడలో ఓ దుకాణం ఏర్పాటు చేసిన బ్యానర్ ప్రజలను ఆకర్షిస్తోంది. రాజకీయ నేతలు ఇచ్చిన సొమ్ము తీసుకొని ఓటు వేసిన ప్రజలకు తమ వద్ద వస్తువులు అమ్మబడవు అంటూ బ్యానర్లలో పేర్కొన్నారు. కష్టపడి సంపాదించిన సొమ్ముతోనే తమ వద్ద వస్తువులు కొనడానికి రావాలని రాసి ఉంది. ఈ బ్యానర్పై గుడివాడ వ్యాప్తంగా చర్చ సాగుతోంది.

## స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ

**- స్ట్రాంగ్ రూమ్స్ వద్ద అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలి**

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్**

ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని, ఇక ఓట్ల లెక్కింపు మాత్రమే మిగిలి ఉంది అని, ఈవిఎం ల భద్రత కోసం స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడు అంచెల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ (ఐజీ) అన్నారు.
మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ పరిధి పెద్దపల్లి జిల్లా మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గల ఈవిఎం ల భద్రత కోసం రామగిరి మండలం పన్నూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ మరియు మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గంల ఈవిఎం ల భద్రత కోసం ఐజా ఇంజనీరింగ్ కళాశాల, ముల్కల, మంచిర్యాల స్ట్రాంగ్ రూమ్స్ ను సందర్శించి భద్రత ఏర్పాట్లు లను పోలీస్ అధికారులతో కలిసి సీపీ పరిశీలించి అధికారులకు సూచనలు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈవీఎంలను స్ట్రాంగ్రూమ్స్ దగ్గర పోలీసులు పటిష్ట బందోబస్తుతో భద్రపరిచామని తెలిపారు. ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నాం అని స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, కేంద్ర బలగాలు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పహారా కాస్తున్నారు.

ఎలాంటి ప్రమాదానికి, అగ్నిప్రమాదానికి అవకాశం లేకుండా అగ్నిమాపక పరికరాలను సైతం అధికారులు అందుబాటులో ఉంచామన్నారు. స్ట్రాంగ్ రూం ల వద్ద 24 గంటలూ సాయుధ రక్షణలో ఉంటుంది, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుంది అన్నారు. ఈ స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర ఒక ఏసీపీ పర్యవేక్షణ లో ఒక సీఐలు, ఇద్దరు ఎస్ఐలతో పాటు ఇతర సిబ్బందితో 247 విధులు నిర్వహిస్తారన్నారు.
సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, టాస్క్ ఫోర్స్ మల్లారెడ్డి, రామగుండం సీఐ అజయ్ బాబు, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, మంచిర్యాల మహిళ పిఎస్ ఇన్స్పెక్టర్ వెంకట నర్సయ్య, ఎస్ఐ లు ఉన్నారు.

## మీ అభిమానాన్ని గుండెల్లో దాచుకుంటా

**- ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి**



**ఖమ్మం :** పార్లమెంటు స్థానంలో ఓటరు చైతన్యం స్పష్టమైంది. తెలంగాణలోని 17 స్థానాల్లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 75.19 శాతం ఓట్లతో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం రాష్ట్రంలోనే మేటిగా నిలవడం గొప్ప పరిణామం. ఈ ఓట్ల సునామీ సృష్టించిన సరికొత్త చరిత్రలో నేను సైతం భాగస్వామిని అయినందుకు గర్వపడుతున్నాను. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోలాగే ఈ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ను ప్రభంజన శక్తిగా నిలిపేందుకు కంకణం కట్టుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి , వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ , అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ , కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు లకు, కాంగ్రెస్ గెలుపులో భాగం పంచుకునేందుకు కదం తొక్కుతూ గళం కలిపిన సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలకు, కాంగ్రెస్ తో కలిసి నడిచిన తెలుగు దేశం పార్టీ తమ్ముళ్లకు, ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో శ్రమించిన కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలను ప్రజా క్షేత్రంలోకి తీసుకెళుతూ నాకు మరింత ప్రాచుర్యం కల్పించిన ప్రింట్ ఒ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారాన్ని మరువలేను. పార్టీపై ప్రేమతో, నాపై అభిమానంతో బహిర్గతం అవ్వకుండా నాకు వెన్నుదన్నుగా నిలిచిన అజ్ఞాత కార్యకర్తలకు సైతం రుణ పడి ఉంటా. వేసవి ఎండను సైతం లెక్క చేయకుండా ఓటు కోసం పోటెత్తిన ఓటరు మహాశయులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీరు నాపై కురిపించిన ప్రేమ, అభిమానాన్ని ఎప్పటికీ నా గుండెల్లో దాచుకుంటాను. ఈ ఎన్నికల సాక్షిగా మీతో పెనవేసుకున్న ఆ బంధాన్ని, అనుబంధాన్ని జీవిత కాలం కొనసాగిస్తానని మాట ఇస్తున్నాను.

## తెలుగు రాష్ట్రాల్లో కూల్ వెదర్

**హైదరాబాద్ :** నిన్న తూర్పు మధ్యప్రదేశ్ నుంచి విదర్భ, మరాత్వాడ, అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా కోమరిన్ ప్రాంతం వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగిన ద్రోణి / గాలి విచ్ఛిన్నతి ఈ రోజు బలహీనపడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానముగా దక్షిణ, ఆగ్నేయ దిశల నుండి వీస్తు?న్నాయి.ఈ రోజు, రేపు, ఎల్లుండి తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు కొన్ని చోట్ల కురిసే అవకాశం వుంది. ఈరోజు రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 - 50 కి. మీ., వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు, భారీ వర్షాలు, వడగళ్ళతో కూడిన వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది.

రేపు కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 - 50 కి. మీ., వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది.ఎల్లుండి రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 - 40 కి. మీ., వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది.మే 10న ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 40 నుంచి 50 కి.మీ.) కూడిన వర్షాలు తెలంగాణలో ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. సాయంత్రం లేదా రాత్రి సమయంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 35 డిగ్రీలు, 24 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది.

ఉపరితల ఈదురు గాలులు దక్షిణ - తూర్పు దిశలో వీచే అవకాశం ఉంది. గాలి వేగం గంటకు 4 - 6 కిలో మీటర్ల నుంచి వీచే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 37.8 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 23.5 డిగ్రీలుగా నమోదైంది. 62 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. దక్షిణ అంతర్గత కర్ణాటక, పొరుగు ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఇప్పుడు సగటు సముద్రమట్టానికి 1.5 కిలో మీటర్ల వరకూ విస్తరించి ఉంది. ద్రోణి దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి వాయువ్య మధ్యప్రదేశ్ వరకూ మధ్య మహారాష్ట్ర మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో విస్తరించింది. నైరుతి రుతుపవనాలు మే 19 నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవులలోకి ప్రవేశించే అవకాశం ఉంది.ఉత్తర కోస్తాలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. భారీ వర్షం ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. భారీ వర్షం ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉంది.

## వైరల్ అవుతున్న నాగబాబు ట్వీట్

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి, అలాగే రాష్ట్రంలో అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలకు ఎన్నికలు పూర్తి అయ్యాయి. అధికారంలోకి వైసీపీ పార్టీ తామే మరోసారి పగ్గాలు చేపడతామని ధీమాగా ఉంది. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలకు చెందిన కూటమి తాము అధికారంలో రావడం ఖాయమని, ఏపీ ప్రజలు మార్పు కోరుకున్నారని, అందుకు అనుగుణంగా తమకు ఓటు వేశారని బలంగా చెబుతున్నారు. ఎవరు అధికారంలోకి వస్తారు? అనేది పక్కన పెడితే... జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సోదరుడు, ఆ పార్టీలో క్రియాశీలక సభ్యులు కొణిదెల నాగబాబు చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో కాక రేపుతోంది."మాతో ఉంటూ ప్రత్యర్థులకు పని చేసేవాడు మా వాడు అయినా పరాయివాడే. మాతో నిలబడే వాడు పరాయివాడు అయినా మావాడే...!" అని సోమవారం రాత్రి నాగబాబు ట్వీట్ చేశారు. అంతకు మించి ఆయన ఏమీ పేర్కొనలేదు. పైగా, ఏపీలో పోలింగ్ అంతా ముగిశాక రాత్రి పది గంటల సమయంలో ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దాంతో ఆయన ఎవరిని ఉద్దేశిస్తూ ట్వీట్ చేశారనేది హాట్ టాపిక్ అయ్యింది.నాగబాబు ట్వీట్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ను టార్గెట్ చేస్తూ చేసినది అని పలువురు నెటిజనులు అభిప్రాయపడుతున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి వర్సెస్ వైసీపీ మధ్య ఏపీ ఎన్నికలు జరిగాయి. అయితే, వైసీపీకి జనసేనకు మధ్య ప్రచార పోరు ఉప్పు నిప్పు అన్నట్టు సాగింది. వైసీపీని అధికారం నుంచి దించడమే లక్ష్యంగా పవన్ కల్యాణ్ ప్రచారం చేశారు. ఆయనకు సినిమా పరిశ్రమ ప్రముఖుల నుంచి మద్దతు లభించింది. అల్లు అర్జున్ కూడా ట్వీట్ చేశారు. కాని ప్రచారం ముగింపు రోజు వైసీపీ నంద్యాల అభ్యర్థి శిల్ప రవి ఇంటికి వెళ్లారు. దీన్ని జనసేన శ్రేణులు జీర్ణించుకోలేకపోయాయి.వైసీపీతో పవన్ పోరాడుతుంటే ఆ పార్టీ అభ్యర్థి ఇంటికి బన్నీ వెళ్లడం ఏమిటని మెగా ఫ్యాన్స్, రాజకీయ కార్యకర్తలు ప్రశ్నించారు. తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో ఓటు వేయడానికి వచ్చిన బన్నీ ముందు ఈ ప్రశ్న ఉంచగా... పార్టీలతో తనకు సంబంధం లేదని, తనవాళ్లు ఏ పార్టీలో ఉన్నా సరే మద్దతు ఇస్తానని ఆయన వివరణ ఇచ్చారు. అది మెగా వర్గాలకు సంతృప్తికరంగా లేదని సమాచారం.

ఆ అభిమానుల ఆకాంక్షలకు అనుగుణంగా నాగబాబు ట్వీట్ చేశారనే అభిప్రాయం పలువురిలో వ్యక్తం అవుతోంది.వైసీపీ అభ్యర్థి ఇంటికి వెళ్లిన అల్లు అర్జున్ తమ కుటుంబ సభ్యుడు అయినా సరే తమకు పరాయివాడి కింద లెక్క అన్నట్టు ఆయన ట్వీట్ చేశారని, ఆ పోస్టులో నిగూఢ అర్థం అదేనని అనలిస్టులు సైతం ఆఫ్ ది రికార్డ్ కామెంట్ చేస్తున్నారు. అది పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ నేత వర్మను ఉద్దేశించి చేసిన ట్వీట్ అని కొందరు చెబుతున్నారు. నాగబాబు ట్వీట్ వెనుక ఏ ఉద్దేశం ఉందనేది ఆయనకు మాత్రమే ఎరుక.

## బరి తెగించిన వైసీపీ నాయకులు

**- మహిళలపై దాడులు**

**కళ్యాణదుర్గం** కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామంలో ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేశారని మహిళలపై వైసీపీ నాయకులు దాడులు చేసారు. దాడిలో తీవ్రంగా గాయపడిన బోయ అనసూయమ్మ ను మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. మరో ముగ్గురు నరసింహులు, జ్యోతి, లలితమ్మలకు గాయాలయ్యాయి. వారు కళ్యాణదుర్గం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. కళ్యాణదుర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు దాడికి ఖండించారు

## ఐదు నెలల శిశువుపై పెంపుడు కుక్క దాడి

**- రక్తపు మడుగులో బాలుడు మృతి**

**- ఆవేశంలో కుక్కను చంపేసిన కుటుంబికులు**

**తాండూరు** వికారాబాద్ జిల్లా తాండూరులో అమానుషం చోటు చేసుకుంది. 5 నెలల శిశువుపై ఓ పెంపుడు కుక్క దాడి చేసింది. విక్షణంగా దాడి చేయడంతో రక్తపు మడుగులో బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. మహబూబ్ జిల్లాకు చెందిన దత్తు, లావణ్య దంపతులు తాండూరు మండలం గౌతాపూర్ గ్రామ పంచాయతి పరిధి బసవేశ్వర నగర్ లో సంగెంకలాన్ గ్రామానికి చెందిన జి.నాగభూషణంకు చెందిన పాలిషింగ్ యూనిట్లో పనిచేస్తున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం వీరికి వివాహము జరిగింది. గత 5 నెలల క్రితం వీరికి బాలుడు(సాయి నాథ్) జన్మించాడు. మంగళవారం ఉదయం దత్తు యూనిట్లో పనిచేస్తుండగా, భార్య వస్తువులు కొనేందుకు ఇంటి బయటకు వచ్చింది. ఇంతలో పాలిషింగ్ యూనిట్ యజమానికి చెందిన పెంపుడు కుక్క ఇంట్లోకి వెళ్లి బాలుడుపై దాడి చేసి కరిచేసింది. అప్పటికే కేకలు విన్న కుటుంభీకులు వచ్చి చూసే సరికి బాలుడు మృతి చెందాడు. బాలుడి మృతికి కారణమైన కుక్కను ఆవేశంతో కుటుంభ సభ్యులు దాడి చేసి చంపేశారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. విషయం తెలుసుకున్న కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

## విద్యుత్ షాక్తో రైతు, ఒక పశువు మృతి

**మడకశిర** శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలోని చీపులేటి గ్రామ సమీపంలో రైతు నరసింహారెడ్డి పొలంలోకి పశువులను మేపడానికి వెళ్తున్న సందర్భంలో ఉన్నట్టుండి లెవెన్ కె.వి విద్యుత్ వైరు నరసింహారెడ్డి పైన పడి మృతి చెందాడు.
అతను మేతకు తోలుకొని వెళ్తున్న పశువు కూడా అక్కడికక్కడే మృతి చెందింది. - పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## వెంకటగిరిలో దళితుల ధర్నా

**వెంకటగిరి** ఉమ్మడి నెల్లూరు జిల్లా: వెంకటగిరి పట్టణం బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడంపై స్థానికులు నిరసనకు దిగారు. రెండు రోజుల క్రితం వెంకటగిరి ఈఎస్ఎస్ డిగ్రీ కాలేజ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. వెంకటగిరి క్రాస్ రోడ్డు వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.దాంతో తిరుపతి జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.పోలీసులు భారీగా చేరుకుని దళిత సంఘాలకు నచ్చజెప్పే ప్రయత్నంచేసారు

## వైకాపా నేతపై టీడీపీ కార్యకర్తల దాడి

**కొత్తపేట** ఆత్రేయపురం మండలం ఆత్రేయపురం గ్రామం లో వైసీపీ నాయకుడు పై టీడీపి వర్గీయులు దాడి జరిపారు. సోమవారం పోలింగ్ బూత్ వద్ద గబ్బర్ సింగ్ అనే టీడీపీ నాయకుడు పై జరిగిన వివాదాన్ని దృష్టిలో పెట్టుకుని మంగళవారం ఉదయం తమ కార్యకర్తలను వెంటబెట్టుకుని వైసీపీ నాయకుడు నెంబర్ వన్ గోపి పై దాడికి దిగారు. సుమారు యాభై మంది కలిసి పిడిగుద్దులు కురిపించారరు. దాడి లో గాయపడ్డ వైసీపీ నేతను పోలీస్ లు 108 లో హాస్పిటల్ కు తరలించారు. గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటుచేసారు.

## స్ట్రాంగ్ రూమ్ను పరిశీలించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం జరిగిన పోలింగ్ తర్వాతభువనగిరి పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన ఈవిఎం బాక్స్ లను భువనగిరి లోని అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో స్ట్రాంగ్ రూములలో భద్రపరిచారు.భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు మంగళవారం భద్రత మధ్యన ఉన్న స్ట్రాంగ్ రూములను పరిశీలించారు .ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి బాలలక్ష్మి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పోత్నక్ ప్రమోద్ కుమార్, స్పోక్స్ పర్సన్ వచన కుమార్ తదితరులు వారి వెంట ఉన్నారు

## తెనాలి ఎమ్మెల్యేపై కేసు

**గుంటూరు** తెనాలి వైసీపీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పై పోలీస్ కేసు నమోదైంది. పోలింగ్ రోజు బూత్ లోనే ఆయన ఓ ఓటరుపై దాడి చేసిన సంగతి తెలిసిందే. బాధితుడు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఎమ్మెల్యే సహా మరో ఏడుగురిపై కేసు నమోదు చేశారు. తనపై ఎమ్మెల్యే కాకుండా మరో ఆరుగురు దాడి చేశారని బాధితుడైన గొట్టిముక్కల సుధాకర్ తన ఫిర్యాదులో వివరించారు.పోలింగ్ బూత్ లో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఓ ఓటరుపై చేయి చేసుకోవడం.. తిరిగి ఆయన ఎమ్మెల్యే చెళ్లు మనిపించిన ఘటన మే 13న సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఏపీలో ఎన్నికల వేళ వందల సంఖ్యలో ఉద్రిక్తతలు, ఘర్షణలు, పదుల సంఖ్యలో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోగా.. ఈ ఘటన మాత్రం బాగా హైలెట్ అయింది. ఈ వీడియో కూడా సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. గుంటూరు జిల్లా తెనాలి ఐతానగర్ పోలింగ్ బూత్ వద్ద ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్.. తన ఫ్యామిలీతో కలిసి ఉదయం 11 గంటల సమయంలో వచ్చారు.అయితే, అందరితో పాటు క్యూలైన్ లో నిలబడకుండా నేరుగా బూత్ లోకి వెళ్లి ఓటు వేశారు. తన ఫ్యామిలీని కూడా వెంట తీసుకెళ్లి ఓటు వేశారు. అప్పటికే దాదాపు గంటలతరబడి క్యూలైన్ లో ఉన్న ఓటర్లు తీవ్ర అసహనానికి గురయ్యారు. కానీ, వారిలో గొట్టుముక్కల సుధాకర్ అనే ఓటరు ఎమ్మెల్యేను ప్రశ్నించారు. క్యూలో నిలబడి ఉన్నవారంతా ఓటు వేయడానికి వచ్చినవారే మీరెందుకు నేరుగా వెళ్లి ఓటు వేశారు.. అంటూ మాట్లాడారు. ఈ మాటలను ఓటు వేసి బయటికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆయన అనుచరులు చెప్పారు.నువ్వెవరివి రా చెప్పడానికి అంటూ ఎమ్మెల్యే శివకుమార్ దౌర్జన్యంగా ఓటరు సుధాకర్ చెంపపై కొట్టారు. ఆ పరిస్థితిలో తన ఆగ్రహాన్ని కంట్రోల్ చేసుకున్న ఓటరు సుధాకర్ అదే ఊపులో ఎమ్మెల్యే శివకుమార్ చెంపపై లాగి ఒక్కటి కొట్టారు. ఈ పరిణామంతో ఎమ్మెల్యే అనుచరులు, కుటుంబ సభ్యులు వెంటనే సుధాకర్పై దాడిచేసి విచక్షణారహితంగా పిడిగుద్దులు కొట్టారు. కాళ్లు, చేతులతో ఎడాపెడా ఎక్కడ పడితే అక్కడ దాడి చేశారు. బాధితుడి అరుపులు విన్న పోలీసులు వారిని అతి కష్టం మీద ఆపగలిగారు. పోలీసు వ్యాన్లో బాధితుడ్ని తరలించారు. వ్యాన్ వద్దకు తీసుకువెళ్తున్న సమయంలోనూ పోలీసుల సమక్షంలోనే సుధాకర్ను ఎమ్మెల్యే అనుచరులు కొడుతూనే ఉన్నారు.

## పాదయాత్రకు సిద్ధమంటున్న మాధవీలత

**హైదరాబాద్ :** హైదరాబాద్ లోకసభ సెగ్మెంటులో బుర్ఖా ఎపిసోడ్ ఇప్పుడు కొత్త పంచాయితీగా మారింది. ఒక పోలింగ్బూత్లో బుర్ఖాలు తొలగించాలంటూ ముస్లిం మహిళలను బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత కోరడం వివాదాస్పదమైంది. బూత్లెవల్ ఆఫీసర్ ఫిర్యాదుతో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ స్పందించారు. ఆయన ఆదేశాలతో పోలీసులు ఈఎఫ్ఐ నమోదు చేశారు.బుర్ఖాలు తీయాలని ముస్లిం ఓటర్లను కోరడాన్ని మాధవీలత సమర్థించుకున్నారు. 150 మంది మహిళలను మరో ప్రాంతం నుంచి తీసుకొచ్చారన్న సమాచారంతో తాము ఆ పోలింగ్ బూత్కు వెళ్లామన్నారు. ఓటర్లను సరిపోల్చుకోవడానికి బుర్ఖాలు తొలగించాలని పోలీసులు కోరడం లేదన్నారు. మహిళా పోలీసులు అలా చెక్ చేయడానికి తమకు ఇన్స్ట్రక్షన్స్ లేవని తమ అధికారులు చెప్పినట్లు మాధవీలత ఆరోపిస్తున్నారు. హైదరాబాద్ పాతబస్తీలో దొంగ ఓట్ల భరతం పడతానని మాధవీలత అంటున్నారు. ఇందుకోసం తాను పాదయాత్ర చేస్తాననీ తెలిపారు.

## త్రిముఖ పోరులో వెనుకబడిన బీఆర్ఎస్.?

8 సీట్లు గెలుస్తాయని భావిస్తున్నారు. హైదరాబాద్ సీటు ఎంఐఎం గెలిచే అవకాశమే ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ అంచనాలు నిజమైతే బీఆర్ఎస్‌కు ఇక కష్టమే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## వారణాసిలో హ్యాట్రిక్‌పై గురి

చేశారు. ప్రస్తుతం మోదీపై అజయ్‌రాయ్ అనే కాంగ్రెస్ నేత పోటీలో ఉన్నారు. 2014లో వడోదర, వారణాసిలోపోటీ చేసిన మోదీ 2019, 2024లో మాత్రం వారణాసి నుంచి మాత్రమే పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఆరు లక్షలకుపైగా మోజార్టీ వస్తే 2014లో నాలుగు లక్షలకుపైగా మోజార్టీ వచ్చింది. మోదీ నామినేషన్ కార్యక్రమాన్ని ముందస్తు ప్రమాణ స్వీకార కార్యక్రంగా నిర్విహిస్తోంది బీజేపీ. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను, మిత్ర పక్షాల ముఖ్యమంత్రులను ఆహ్వానించింది. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు కూడా కార్యక్రమానికి వచ్చాయి. తెలుగు రాష్ట్రాల నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ఈ నామినేషన్ ప్రక్రియలో భాగమయ్యారు. నామినేషన్ వేయడానికి ముందు ఈ ఉదయం ప్రత్యేక పూజలు చేశారు మోదీ. ఉదయం గంగాదేవి ఆశీస్సులు తీసుకున్నారు. అక్కడ వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేశారు. గంగాదేవికి చీరసారె సమర్పించారు. అనంతరం క్రూయిజ్‌లో వెళ్లి కాళభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి వచ్చిన తర్వాత బీజేపీ ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్నారు. సుమారు ఆరు కిలోమీటర్ల మేర సాగిందీ మోదీ నామినేషన్ ర్యాలీ. ర్యాలీ రథంపై మోదీతోపాటు ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. దారి పొడవునా బీజేపీ శ్రేణులు మేళతళాలు, పూలు, జైజై ధ్వానాల మధ్య మోదీకి స్వాగతం పలికారు.

## తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో 65.67 శాతం పోలింగ్

50.78 శాతం, సికింద్రాబాద్ 49.04 శాతం, హైదరాబాద్ 48.48 శాతం, చేవెళ్ల 56.50 శాతం, మహబూబ్ నగర్ 72.43 శాతం, నాగర్ కర్నూలు 69.46 శాతం, నల్గొండ 74.02 శాతం, భువనగిరి 76.78 శాతం, వరంగల్ 68.86 శాతం, మహబూబాబాద్ 71.85 శాతం, ఖమ్మం 76.09 శాతం ఓటింగ్ నమోదయింది.

### భువనగిరి ఓటర్లు భేష్..

అత్యధికంగా భువనగిరి నియోజకవర్గంలో 76.78 శాతం పోలింగ్ నమోదు అయినట్లు వికాస్ రాజ్ తెలిపారు. ఈ ఎన్నికల్లో అత్యల్పంగా హైదరాబాద్‌లో 48.48 శాతం పోలింగ్ నమోదైంది. అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యధికంగా నర్సాపూర్ సెగ్మెంట్‌లో 84.25 శాతం ఓటింగ్ నమోదు కాగా, మలక్‌పేట అసెంబ్లీ స్థానంలో అత్యల్పంగా 42.76 శాతం పోలింగ్ నమోదైనట్లు ఈసీ వెల్లడించింది. మల్కాజిగిరి పార్లమెంట్ లోని మేడ్చల్ అసెంబ్లీ సెగ్మెంట్లో అత్యధికంగా 3,85,149 మంది ఓటు హక్కు వినియోగించుకోగా, అత్యల్పంగా మహబూబాబాద్ పార్లమెంట్ లోని భద్రాచలం అసెంబ్లీ సెగ్మెంట్లో 1,05,383 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జూన్ 4న 34 ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో కౌంటిగ్ ప్రక్రియ చేపడతామని వికాస్‌రాజ్ తెలిపారు. మొత్తం ఓటర్లు 3,32,16,348 (3 కోట్ల 32 లక్షల 16 వేల 3 వందల 48 మంది) కాగా, అందులో 2,20,24,806 (2 కోట్ల 20 లక్షల 24 వేల 8 వందల 6) మంది ఓటింగ్ లో పాల్గొన్నారు. ఇది మొత్తం ఓటర్లలో 66.3 శాతమని ఈసీ పేర్కొంది. 2,20,24,806 మంది ఓటర్లలో 2,18,14,035 మంది ఓటర్లు 35,809 పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ ఓటింగ్ కేంద్రాలు, హోం ఓటింగ్, ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లలో 2,10,771 మంది ఓటు వేశారు.

## పల్నాడు, చంద్రగిరిలో ఉద్రిక్తం

కొత్తగణేషునిపాడులో సోమవారం సాయంత్రం టీడీపీ, వైసీపీ వర్గాలు రెండు గ్రూపులుగా విడిపోయి నాటుబాంబులతో దాడి చేసుకున్నాయి. సోమవారం అర్ధరాత్రి వరకూ ఈ గొడవలు కొనసాగాయి. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టినప్పటికీ సోమవారం రాత్రంతా కొత్తగణేషుడిపాడులో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. దీంతో వైసీపీ వర్గానికి చెందిన కొంతమంది రాత్రంతా పోలీసుల భద్రత మధ్యన గుడిలోనే ఉన్నట్లు తెలిసింది. మరోవైపు మంగళవారం ఉదయం వైసీపీ నేతలు కాసు బ్రహ్మానందరెడ్డి, అనిల్ కుమార్ ఘటనాస్థలికి చేరుకోవటంతో మరోసారి ఉద్రిక్తతలు తలెత్తాయి. ప్రత్యర్థి వర్గం వైసీపీ నేతల కాన్వాయిమీద కర్రలు, రాళ్లతో దాడి చేశారు. దీంతో పరిస్థితి మరోసారి చేయిదాటడంతో కేంద్ర బలగాలు జోక్యం చేసుకున్నాయి. గాల్లోకి కాల్పులు జరిపి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం వైసీపీ నేతలను అక్కడి నుంచి తరలించారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో పల్నాడులో మరికొన్ని రోజులు ఆంక్షలు కొనసాగించాలని పోలీసులు భావిస్తున్నారు.

### చంద్రగిరి అభ్యర్థి పులివర్తి నానిపై దాడి

మరోవైపు తిరుపతి జిల్లా చంద్రగిరిలోనూ ఇలాంటి పరిస్థితే నెలకొంది. చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై దాడి జరిగింది. తిరుపతి పద్మావతి కాలేజ్ సమీపంలో వెళ్తున్న పులివర్తి నానిపై వైసీపీ శ్రేణులు దాడి చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. పద్మావతి యూనివర్సిటలో ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూం ఉంది. అక్కడ భద్రతను పరిశీలించేందుకు పులివర్తి నాని అక్కడి వెళ్లగా.. తిరుగు ప్రయాణంలో ఈ దాడి జరిగింది. వైసీపీ కార్యకర్తల దాడిలో నాని భద్రతా సిబ్బందికి గాయాలు అయ్యాయి. ఈ క్రమంలో పులివర్తి నాని కారు కూడా ధ్వంసం అయింది. ఆ దాడిని నిరసిస్తూ మహిళా యూనివర్సిటీ రోడ్డుపైనే నాని బైఠాయించి నిరసన తెలిపారు. వైసీపీ శ్రేణులను చెదరగొట్టేందుకు పులివర్తి నాని భద్రతా సిబ్బంది గాల్లోకి రెండు రౌండ్ల కాల్పులు కూడా జరిపారు. ఏపీలో ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ఇలాంటి పరిస్థితులు ఆగడం లేదు. పులివర్తి నానిపై జరిగిన దాడి ఘటనలో ఆయన భద్రతా సిబ్బందికి తలపై గాయం అయింది. ఈ దాడి గురించి విషయం తెలుసుకున్న టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పద్మావతి మహిళా యూనివర్సిటీకి చేరుకున్నారు. నిందితులు ప్రాంగణం లోపలే ఉండి ఉంటారని భావించి వారి కోసం మొత్తం గాలించారు. కానీ, ఘటన జరిగిన ప్రాంతంలో ఓ ఎరుపు రంగు హ్యుండయ్ ఆరా ఏపీ 39 ఎంఎఫ్ 5788 కారును టీడీపీ కార్యకర్తలు గుర్తించారు. అందులో వైసీపీ జెండాలు, కండువాలు, మద్యం బాటిళ్లు ఉండడంతో టీడీపీ నేతలు ఆ కారును పూర్తిగా ధ్వంసం చేశారు. స్ట్రాంగ్ రూం వద్ద వైసీపీ కార్యకర్తలు ఏం చేస్తున్నారని టీడీపీ నేతలు ప్రశ్నించారు. అయితే, ఈ దాడికి పాల్పడిన వ్యక్తి.. రామాపురంకు చెందిన వైసీపీ నేత భాను అతని అనుచరులు అని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. వారు పులివర్తి నాని కారుపై సుత్తి, రాడ్లతో దాడికి యత్నించినట్లుగా గన్ మ్యాన్ తెలిపారు. ఈ రాళ్ల దాడిలో గన్ మ్యాన్ ధరణి తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆత్మరక్షణ కోసం గన్ మ్యాన్ ధరణి గాల్లో కాల్పులు జరిపారు. టీడీపీ నేతలు గన్ మ్యాన్ ను తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్, బీజేపీలకు చమటలు పట్టించాం

చెప్పారు. ఎన్డీయే, ఇండియా కూటమిలో లేని పార్టీలే నిర్ణయాత్మక శక్తిగా మారనున్నాయి. గల్లీ దోస్తీ, ఢిల్లీ లో కుస్తీ రెండు జాతీయ పార్టీల పరిస్థితి ఇదన్నారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ.. 'బీజేపీని గెలిపిచేందుకు కిషన్ రెడ్డి కన్నా కూడా రేవంత్ రెడ్డే ఎక్కువ కష్టపడ్డాడు. నిజామాబాద్, కరీంనగర్, సికింద్రాబాద్, మల్కాజ్ గిరి లాంటి ఆరేడు చోట్లు కాంగ్రెస్ డమ్మీ క్యాండిడేట్లను పెట్టింది. కేసీఆర్ బస్సుయాత్ర మొత్తం లోక్ సభ ఎన్నికల ముఖ చిత్రాన్ని మార్చేసింది. 17 రోజుల బస్సుయాత్ర కాంగ్రెస్, బీజేపీలను గింగిరాలు తిప్పింది. దీంతో కాంగ్రెస్, బీజేపీ లు దిగిరావాల్సిన పరిస్థితి వచ్చింది. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం కనబడుతోంది. ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలకు ముచ్చెమటలు పట్టించాం.కొత్త జిల్లాలను రద్దు చేయాలని, కేసీఆర్ ఆనవాళ్లను తుడిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. వందరోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి మోసం చేయడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది.

రైతుబంధు, బోనస్, కరెంట్ విషయంలో రైతులు భగ్గున మండుతున్నారు. రుణమాఫీ విషయంపై తేదీలు మార్చుతున్నారు. 100 రోజుల్లో రూ. 2500 అని చెప్పి మహిళల్ని మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళలకు 100 రోజుల్లోనే రూ. 2500, స్కూటీలు, తులం బంగారం ఇవ్వలేదు. నీళ్ల కోసం ప్రజలు రోడ్లెక్కుతున్నారు. ఫించన్ రూ. 4 వేలు అని చెప్పి జనవరి నెల రూ.2 వేలు ఎగగొట్టిండు. ఎటు చూసినా కాంగ్రెస్ పై వ్యతిరేకత, బీజేపీ మీద కూడా ప్రజల్లో సానుకూలత లేదని' కేటీఆర్ పేర్కొన్నారు. "పెట్రోల్, డిజీల్, నిత్యావసరాలు, సిలిండర్ ధరల పెంపుతో కేంద్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది. మేం సామాజిక న్యాయాన్ని పాటించాం. 12 జనరల్ స్థానాల్లో 50 శాతం బీసీలకే ఇచ్చాం. పోరాటే తత్వం ఉన్న వాళ్లకు మేము సీట్లు ఇచ్చాం. బీజేపీ, కాంగ్రెస్ లు మాత్రం పారాచ్యూట్ లీడర్లకు సీట్లు ఇచ్చారు. దీంతో వాళ్ల పార్టీలోనే వ్యతిరేకత వచ్చింది. గత ఐదు నెలల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం టైమ్ పాస్ చేసింది. కాళేశ్వరం, శ్వేతపత్రం, ఫోన్ ట్యాపింగ్ పేరుతో టైమ్ వేస్ట్ చేయడంతో వారిపై అసాధారణ వ్యతిరేకత వచ్చింది. ఇప్పటినుంచైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను అమలు చేయకపోతే దారుణమైన పరాభవం తప్పదు. కాంగ్రెస్, బీజేపీలు సన్నాయి నొక్కులు నొక్కుతూ, కేసీఆర్ ను తిట్టేందుకేనని ప్రజలు గ్రహించారన్నారు కేటీఆర్.ప్రత్యర్థులు చేసిన దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి, అద్భుతంగా పనిచేసిన సోషల్ మీడియా వారియర్స్ కు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కేసులు పెడతానని బెదిరించినప్పటికీ, పార్టీ విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని కార్యకర్తల్ని అభినందించారు. ఈ ఎన్నికల్లో వచ్చిన ఆదరణతో పార్టీ పదికాలాల పాటు ఉంటుందన్న ఉత్సాహం జోష్ వచ్చిందన్నారు. ఎన్నికల్లో మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు కేటీఆర్.

## విద్యుత్ శాఖలో కావాలనే పవర్ కట్ చేస్తున్నారు

దక్కవన్నారు. రాజకీయాల్లో హత్యలు ఉండవని ఆత్మహత్యలే ఉంటాయని అందుకు బీఆర్ఎస్ నిదర్శనమన్నారు. తమకు బీజేపీతో మాత్రమే పోటీ అన్నారు. జాతీయస్థాయిలో బీజేపీకి పూర్తి మెజార్టీ రాదని జోస్యం చెప్పారు. మెదక్ లోక్ సభ స్థానంలో బీజేపీ మూడో స్థానానికి పడిపోతుందని పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లో గతంలో కంటే మెరుగైన పోలింగ్ నమోదయిందన్నారు. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి కనీసం 20వేల మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు పూర్తిగా బీజేపీ కోసం పని చేశాయని ఆరోపించారు. రానున్న పదేళ్లు కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీలలోకి ఎమ్మెల్యేలు వెళితే బీఆర్ఎస్ పార్టీ ఉండదన్నారు. ముదిరాజ్‌లకు మంత్రి పదవి ఇస్తామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులపై కేబినెట్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు ప్రభాకర రావు ఎవరో తనకు తెలియదని కేసీఆర్ అంటున్నారని... కానీ ఈ కేసులో ఆయన ఉన్నట్లు కూడా తనకు తెలియదని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై అసెంబ్లీలో చర్చిస్తామని వెల్లడించారు. రేసింగ్ కేసులో నిధుల గోల్ మాల్‌పై విచారణ జరుగుతోందన్నారు. ఆకస్మిక తనిఖీలు, పర్యటనలు ఉంటాయని తెలిపారు. మూసీ నదిని ఆదాయవనరుగా మారుస్తామన్నారు.

### రైతు రుణమాఫీకి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తాం

త్వరలో బ్యాంకర్లతో సమావేశమవుతామని ముఖ్యమంత్రి తెలిపారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీపై చర్యలు చేపడతామన్నారు. రైతుల రుణాల మాఫీ కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని హాస్టళ్లకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఎన్నికలు ముగియగానే రేపటి నుంచి పాలనపై దృష్టి సారిస్తామన్నారు. హామీల అమలుపై సమీక్ష చేస్తామన్నారు. రైతు రుణమాఫీ, గిట్టుబాటు ధర, విద్యా శాఖపై దృష్టి పెడతామన్నారు. ధరణిపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని రేషన్ షాపుల్లో అందించే ఆలోచన చేస్తున్నామన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు.

## కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

ఎదుట హాజరు పరిచారు. ప్రస్తుతం తిహార్ జైల్లో ఉన్న కవిత దర్యాప్తు కొనసాగుతోందని, రిమాండ్ పొడిగించాలని ఈడీ కోర్టుకు విజ్ఞప్తి చేసింది. 8 వేల పేజీల సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేసినట్లు ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. ఈడీ విజ్ఞప్తి మేరకు ఈనెల 20 వరకు ఎమ్మెల్సీ కవిత కస్టడీ పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే సీబీఐ కేసులో కోర్టు ఎమ్మెల్సీ కవితకు మే 20 వరకు కస్టడీ విధించడం తెలిసిందే. సప్లిమెంటరీ ఛార్జిషీట్‌ను పరిగణన లోకి తీసుకునే అంశంపై ఈ 20న కోర్టు విచారణ చేపట్టనుంది. తాజాగా ఈడీ కేసులో కోర్టు కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది.

## వాటి భరతం పడతా

వెళ్లామని తెలిపారు మాధవీలత. ఓటర్లను సరిపోల్చుకోవడానికి బురా?లు తొలగించాలని అటు పోలీసులు, ఇటు పోలింగ్ సిబ్బంది కోరడం లేదన్నారు. మహిళా పోలీసులు అలా చెక్ చేయడానికి తమకు ఎలా ఆదేశాలు లేవని తమ అధికారులు చెప్పినట్లు మాధవీలత ఆరోపించారు. హైదరాబాద్ పాతబస్తీలో దొంగ ఓట్ల భరతం పడతానని అందుకోసం తాను పాదయాత్ర చేస్తానని మాధవీలత చెప్పుకొచ్చారు.

## విదేశీ టూర్‌కుసీబీఐ కోర్టు గ్రీన్ సిగ్నల్

వారితో కొన్ని రోజులు గడపడం కోసం కూడా అక్కడికి వెళుతున్నట్లు జగన్ చెప్పారు. అయితే జగన్ విదేశీ పర్యటన కోసం అనుమతి పిటిషన్ పై సీబీఐ తీవ్రంగా అభ్యంతరం తెలిపింది. జగన్ అక్రమాస్తుల కేసు ఇంకా విచారణ దశలోనే ఉందని జగన్ విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వవద్దని సీబీఐ కోర్టులో కౌంటర్ పిటిషన్ వేసింది. అయినా ఇరు వర్గాల వాదనలు విన్న సీబీఐ కోర్టు జగన్ విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. అయితే ఫోన్ నంబర్, మెయిల్ ఐడీ వివరాలు కోర్టుకు, సీబీఐకి సమర్పించాలని స్పష్టం చేసింది.సీబీఐ కోర్టు నుంచి అనుమతి రావటంతో మే 16 లేదా మే 17వ తేదీల్లో వైఎస్ జగన్ కుటుంబంతో కలిసి ఫారిన్ వెళ్లే అవకాశం ఉంది. అనంతరం జూన్ ఒకటో తేదీన తిరిగి రానున్నారు. జూన్ నాలుగో తేదీన ఏపీ ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ ఎన్నికల ఫలితాలకు ముందుగానే స్వదేశానికి తిరిగి రావాలని జగన్ టూర్ ప్లాన్ చేసుకున్నారు. ఏపీ ఎన్నికల ప్రచారంలో రెండు నెలలపాటు ఎడతెరిపి లేకుండా గడిపిన వైఎస్ జగన్ కొన్నిరోజులు రాజకీయాలను పక్కనబెట్టి కుటుంబంతో గడిపేందుకు యూరప్ టూర్ ప్లాన్ చేసుకున్నట్లు సమాచారం. సిద్ధం సభలు, మేమంతా సిద్ధం బస్సుయాత్రలతో కుటుంబానికి దూరంగా ఉన్న వైఎస్ జగన్ కొన్నిరోజుల పాటు కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్లనున్నారు.

## తాడిపత్రిలో టెన్షన్ టెన్షన్

సీఐ మురళీకృష్ణ కు గాయాలయ్యాయి.

### పోలీస్ స్టేషన్ ముందు జేసీ ప్రభాకర్ రెడ్డి ధర్నా

ఈ ఘటన మరిచిపోకముందే మళ్లీ మంగళవారం నాడు అనంతపురం జిల్లా తాడిపత్రిలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సోమవారం టిడిపి నేత సూర్య ముని ఇంటిపై వైసీపీ నేతలు దాడి చేశారు. ఈ దాడికి నిరసనగా పోలీస్ స్టేషన్ వద్ద జేసీ ప్రభాకర్ రెడ్డి ధర్నాకు దిగారు. తర్వాత ఆయన వైసీపీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటి వైపు కార్యకర్తలతో వెళుతుండగా వైసీపీ శ్రేణులు అక్కడికి భారీగా చేరుకున్నాయి.

### టియర్ గ్యాస్ ప్రయోగించిన పోలీసులు

దీంతో మళ్ళీ టిడిపి వైసిపి శ్రేణుల మధ్య ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకోగా వారిని చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ను ప్రయోగించారు. రాయలసీమలోని అత్యంత సమస్యాత్మక నియోజకవర్గమైన తాడిపత్రి ఎన్నికల ప్రారంభం నుంచి రావణ కాష్టంలా రగులుతుంది. అడుగడుగున వైసిపి, టిడిపి నేతలు ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడుతూ ఘర్షణ వాతావరణం సృష్టిస్తున్నారు.

### దాడులు చేసుకోవటం పరిపాటిగా మారిన తాడిపత్రి

సోమవారం వైసీపీ నేతలు రిగ్గింగ్ చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ శ్రేణులు అక్కడికి చేరుకోవడంతో ఇరు వర్గాల మధ్య రాళ్లదాడి జరిగింది. తెలుగుదేశం పార్టీకి సహకరించిన వారిపైన వైసిపి దాడులు చేయడం, తమ వారిపై దాడి చేసిన వారిపైన తెలుగుదేశం పార్టీ శ్రేణులు దాడులకు పాల్పడడం ఇక్కడ పరిపాటిగా మారింది.

### జేసీ ప్రభాకర్ రెడ్డి వర్సెస్ పెద్దారెడ్డి

ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు ఇక్కడ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అన్న ఆందోళన కనిపిస్తుంది. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ఎంత పటిష్టమైన బందోబస్తు నిర్వహించినప్పటికీ తాడిపత్రి నియోజకవర్గం లో మాత్రం దాడులు ఆగడం లేదు. జెసి ప్రభాకర్ రెడ్డి వర్సెస్ వైసిపి ఎమ్మెల్యే పెద్దారెడ్డి మధ్య జరుగుతున్న వార్ లో భాగంగా ఈ దాడుల పరంపర కొనసాగుతుంది.

### జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఛార్జిషీటు

జేసీ ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటికి వెళ్లడంపై పోలీసులు జేసీపై ఛార్జిషీటు దాఖలు చేశారు. ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి రెచ్చగొట్టే ధోరణిలో వ్యవహరించడంతోపాటు గొడవలు జరగడానికి కారకులయ్యారంటూ పోలీసులు ఛార్జిషీటులో పేర్కొన్నారు.

## డీజీపీకి చంద్రబాబు ఫోన్

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో పోలింగ్ ముగిసినప్పటికీ పలుచోట్ల హింసాత్మక ఘటనలు కొనసాగుతున్నాయి. విపక్ష టీడీపీ, అధికార వైసీపీ వర్గాలు.. దాడులకు పాల్పడుతున్నాయి. పల్నాడు జిల్లా, చంద్రగిరి, తాడిపత్రి ప్రాంతాల్లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంలేదు.

ఈ క్రమంలోనే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఏపీ డీజీపీకి ఫోన్ చేశారు. టీడీపీ పార్టీ కార్యకర్తలు, ఆస్తులపై వైసీపీ శ్రేణులు చేస్తున్న దాడులు, విధ్వంసాలపై చర్యలు తీసుకోవాలంటూ చంద్రబాబు డిమాండ్ చేశారు. తాడిపత్రి, మాచర్ల, చంద్రగిరి ఘటనలను ప్రస్తావించారు. మాచర్లలో ప్రైవేట్ సైన్యంతో పిన్నెల్లి దాడులకు పాల్పడుతున్నారన్న చంద్రబాబు నాయుడు అన్ని గ్రామాల్లో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే అదనపు బలగాలను తరలించారని కోరారు. శాంతిభధ్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్న చంద్రబాబు నాయుడు దాడులకు పాల్పడుతున్నవారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎన్నికల సందర్భంగా సేవ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మే 13, 2024న లోక్‌సభ ఎన్నికల సందర్భంగా, మహాత్మా గాంధీ ఓపెన్ గ్రూప్, హైదరాబాద్ జిల్లా, దక్షిణ మధ్య రైల్వే రాష్ట్రం నుండి 15 మంది స్కౌట్‌లు, రద్దీ నియంత్రణ, తాగునీటి సరఫరా, సీనియర్ సిటిజన్‌ల రక్షణ, వికలాంగుల సహాయానికి తెలంగాణలోని లాలాగూడ, సికింద్రాబాద్‌లోని వివిధ పోలింగ్ స్టేషన్లలో వారు ఇతర పనులు చేశారు.**









# నేడు డబుల్ ఇస్మార్ట్ వీడియో విడుదల

రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన బ్లాక్‌బస్టర్ మూవీ 'ఇస్మార్ట్' శంకర్. 2019లో విడుదలైన ఈ చిత్రం అటు పూరి, ఇటు రామ్‌కు ఓ డిఫరెంట్ ఇమేజ్‌ను తీసుకొచ్చింది. ఇప్పుడు ఆ మూవీ కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' వస్తోంది. మే 15వ తేదీన ఈ మూవీకి సంబంధించి 85 సెకన్ల వీడియోను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో 'డబుల్ ఇస్మార్ట్ రీక్యాప్' అంటూ స్పెషల్ వీడియో పూరి జగన్నాథ్ విడుదల చేశారు. 'ఇస్మార్ట్ శంకర్' మూవీలోని సన్నివేశాలతో పాటు అప్పుడు థియేటర్స్‌లో అభిమానులు చేసిన సందడితో కూడిన సన్నివేశాలను ఇందులో పొందుపరిచారు.




# సైంధవితో తెగదెంపులు చేసుకున్న జివి ప్రకాశ్

## ఇద్దరం విడిపోతున్న ప్రకటన



తమిళ సంగీత దర్శకుడు, నటుడు జీవీ ప్రకాశ్ ఆయన భార్య గాయని సైంధవితో విడిపోతున్నట్లు ప్రకటించారు. 11 ఏళ్ల వైవాహిక బంధానికి వీడ్కోలు పలుకుతున్నట్లు ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్టు చేశారు. ఆస్కార్ అవార్డ్ విన్నర్ సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ మేనల్లుడు. అయిన జీవీ ప్రకాశ్.. 2013లో తన బాల్య స్నేహితురాలు సైందవిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. 2020లో వారికి ఓ కూతురు పుట్టింది. ప్రస్తుతం పలు కారణాల వల్ల ఇద్దరూ విడిపోతున్నారు. 'చాలా ఆలోచించిన తర్వాత 'సైంధవి, నేను 11 ఏళ్ల వైవాహిక బంధానికి వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నాం. మానసిక ప్రశాంతత, ఇద్దరి జీవితాల్లో మెరుగుకోసం ఒకరికొకరం పరస్పర గౌరవంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇలాంటి కీలక తరుణంలో మా ప్రైవసీకి భంగం కలిగించకుండా ఉండేందుకు మీడియా, స్నేహితులు, అభిమానులు మా నిర్ణయాన్ని అర్థం చేసుకోవాలని కోరుకుంటున్నాం. ఇక నుంచి మేము వేరవుతున్నట్లు అంగీకరిస్తున్నాం. ఈ నిర్ణయం ఇద్దరికీ ఉత్తమమని నమ్ముతున్నాం. ఈ క్లిష్ట సమయంలో మీ మద్దతు చాలా అవసరం' అని జీవీ ప్రకాశ్ పేర్కొన్నారు. తమిళంతోపాటు, తెలుగులో కూడా ఎన్నో హిట్ చిత్రాలకు జీవీ సంగీతం అందించారు. యుగానికి ఒక్కడు, రాజా రాణి, 'అసురన్', 'సురరై పోట్రు' లాంటి సూపర్ హిట్ చిత్రాలకు పాటలు అందించిన ఆయన తెలుగులో ఉల్లాసంగా ఉత్సాహంగా, 'డార్లింగ్', ఎందుకంటే ప్రేమంటా, ఒంగోలు గిత్త, రాజాధి రాజా, జెండాపై కపిరాజు తదితర చిత్రాలకు సంగీతం అందించారు. హీరోగా 15 చిత్రాల్లో నటించారు.

# అల్లు శిరీష్.. బడ్డీ ఫస్ట్ లుక్స్ విడుదల

టాలీవుడ్ యాక్టర్ అల్లు శిరీష్ ప్రస్తుతం బడ్డీ సినిమాలో నటిస్తున్నాడని తెలిసిందే. స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై నిర్మిస్తున్న బడ్డీ నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్‌తోపాటు గ్లింప్స్ వీడియోను లాంఛ్ చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తోంది. రౌడీ గ్యాంగ్ టెడ్డీని చంపేందుకు ప్రయత్నించే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ వీడియో చెబుతోంది. చాలా రోజుల తర్వాత ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ ఆ పిల్ల కనులే సాంగ్ అప్‌డేట్ అందించారు. ఈ పాటను ఉదయం 10 గంటలకు లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. హీరోహీరోయిన్లు ఫోన్‌లో చిట్‌చాట్ చేస్తున్న లుక్ ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇక టెడ్డీ మనుషుల్లా ప్రవర్తించడం.. రౌడీలు టెడ్డీని టార్గెట్ చేయడం.. అల్లు శిరీష్ టెడ్డీని కాపాడేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నాడనే అంశాల చుట్టూ సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఆర్య నటించిన టెడ్డీకి రీమేక్‌గా వస్తున్న ఈ చిత్రానికి సామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రాన్ని కేఈ జ్ఞానవేల్ రాజా సమర్పణలో ఆధన జ్ఞానవేల్ రాజాతో కలిసి నిర్మిస్తున్నారు. బడ్డీలో అజ్మల్ అమీర్, ప్రిషా రాజేశ్ సింగ్, ముఖేశ్ కుమార్, మహ్మద్ అలీ, ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. బడ్డీకి హిప్ హాప్ తమిజా సంగీతం అందిస్తున్నాడు. అల్లు శిరీష్ ఈ సారి ఎవరూ టచ్ చేయని స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు గ్లింప్స్‌తో అర్థమవుతోంది. అల్లు శిరీష్ చివరగా ఊర్వశివో రాక్షసివో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అందుకోలేకపోయింది.




# వేట్టాయన్ పూర్తి చేసిన రజనీకాంత్



వయసుతో సంబంధంతో లేకుండా యువ హీరోలతో పోటీ పడుతూ వరుస చిత్రాల్లో నటిస్తున్నారు తలైవా రజనీకాంత్. సెట్స్ మీదున్న సినిమాల్ని త్వరగా పూర్తి చేస్తూ, కొత్త కథల్ని ఆహ్వానిస్తూ మెరుపు వేగం ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం ఆయన కథానాయకుడిగా టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో రూపొందుతున్న 'వేట్టయాన్' ఇప్పటికే ఆయన పార్ట్ చిత్రీకరణ పూర్తి చేశారు. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. దర్శకుడు, చిత్రబృందం రజనీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఫొటోని అందులో పంచుకుంది. ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, రానా దగ్గుబాటి, ఫహాద్ ఫాజిల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.


ఈ ఏడాది అక్టోబరులోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చిత్రానికి ఇంకా తెలుగు టైటిల్ ఖరారు కాలేదు. ఈ చిత్రం తర్వాత లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' చిత్రం కోసం రంగంలోకి దిగుతారు. ఆ తర్వాత 'జైలర్ 2' పట్టాలెక్కించే ప్రయత్నాలు చేస్తున్నారు.

# యశ్ టాక్సిక్‌లో హ్యూమా ఖురేషి



'కేజీఎఫ్' చిత్రం పాన్ ఇండియా స్థాయి సక్సెస్ కావడంతో యశ్ క్రేజ్ మామూలుగా పెరగలేదు. పాన్ ఇండియాలో గుర్తింపు పొందిన స్టార్స్‌లో అతను కూడా ఒకడిగా స్థానం సంపాదించుకున్నారు. ఆయన తదుపరి చిత్రం 'టాక్సిక్'. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో నయనతార ఓ ప్రధాన పాత్రపోషిస్తునట్లు ఇప్పటికే వార్తలు హల్‌చల్ చేశాయి. ఇప్పుడు ఇందులో మరో పాత్రలో బాలీవుడ్ భామ హ్యూమా ఖురేషీ ఎంపిక అయినట్లు సమాచారం అందింది. ఇందులో ఆమె పాత్ర పూర్తిగా యాక్షన్ తరహాలో ఉంటుందని చిత్ర వర్గాల నుంచి సమాచారం. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ చిత్రంలో వీఎఫ్ఎక్స్‌కు ఎంతో ప్రాధాన్యం ఉందని ఇప్పటికే యాష్ తెలిపారు. దానికోసం యూఎస్‌లోని కొన్ని ప్రముఖ అంతర్జాతీయ వీఎఫ్ఎక్స్ స్టూడియోలతో సంప్రదింపులు కూడా జరుపుతున్నారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా వెర్షన్, ఇంటర్నేషనల్ వెర్షన్‌గా రెండు రూపాల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్ విడుదల కానుంది.

# రిలీజ్‌కు రెడీగా ఉన్న విక్రమ్...తంగలాన్



## కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తోన్న హిస్టారికల్ డ్రామా తంగలాన్ పా రంజిత్ దర్శకత్వం

వహిస్తున్నాడు. బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథగా అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన తంగలాన్ గ్లింప్స్‌తోపాటు ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీలో మలబార్ సోయగం మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుందని అప్‌డేట్ వచ్చిందని తెలిసిందే. తాజాగా దీనిపై మరో వార్త వచ్చేసింది. తంగలాన్ జూన్ 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుండటం దాదాపు ఫైనల్ అయినట్టేనని దీనిపై అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి స్పెషల్ వీడియోను షేర్ చేయగా.. విక్రమ్ తంగలాన్‌లో తన పాత్రకు న్యాయం చేసేందుకు ఎంత ప్రాణం పెట్టి రిస్క్ చేశాడో తెలిసిపోతుంది. ఈ వీడియో చూసిన మూవీ లవర్స్ విక్రమ్ డెడికేషన్‌కు హ్యాట్సాఫ్ చెబుతున్నారు. ఈ మూవీని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేళ్ రాజా తెరకెక్కిస్తుండగా.. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. తంగలాన్ నుంచి ఇప్పటికే మాళవికా మోహనన్ లుక్ విడుదల చేయగా.. డీగ్లామరైజ్‌డ్‌గా కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.



# ఏసిపి కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు

## లంచాలకే పరిమితమైన టౌన్ ప్లానింగ్ అధికారులు

- లంచాలు తీసుకొని తూతూ మంత్రంగా కూల్చివేతలు
- అక్రమ నిర్మాణా దారులతో చేతులు కలుపుతున్న విజిలెన్స్ అధికారులు
- అక్రమ అంతస్తులు నిర్మిస్తున్న శాంతినికేతన్ స్కూల్ యజమాన్యం
- ఇప్పటివరకు ఒక్క నోటీసు కూడా ఇవ్వని టౌన్ ప్లానింగ్ అధికారులు



కాప్రా(ప్రశ్న న్యూస్) విద్యార్థులలో నీతి న్యాయం పెంపొందించి వాళ్లలో అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపాలని విద్యాబోధ చేయవలసిన స్కూలు యజమాన్యమే అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతూ ఓ భారీ అక్రమ నిర్మాణం చేస్తున్న కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం లంచాలు తీసుకుని చోద్యం చూడడం విడ్డూరంగా మారింది. విద్యార్థులకు చెప్పేవి నీతి సూత్రాలు స్కూలు యజమాన్యం పాటించకపోవడం అధికారులకు లంచాల ఆశ చూపి ప్రభుత్వానికి నిధుల ఎగబడుతూ భారీ అక్రమ నిర్మాణం చేస్తున్నారని స్థానికులు ఎన్ని ఫిర్యాదులు చేసినా కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదు. స్థానిక కార్పొరేటర్ కనుసైగల్లో ఈ అక్రమ నిర్మాణం జరుగుతుందని స్థానికులు గుసగుసలాడుతున్నారు. మహానగరంలో అక్రమ నిర్మాణాలు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయి. నిర్మాణాల నిమిత్తం తీసుకున్న అనుమతులను ఉల్లంఘించి నిర్మాణాలు జరుగుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో అసలు అనుమతులు తీసుకోకుండానే నిర్మాణలు చేపడుతున్నారు. అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే అడుకోవల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులకు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నా, వాటిని అడ్డుకోలేకపోతున్నారు. అక్రమ నిర్మాణాలను ఒక రకంగా బల్దియా టౌన్ప్లానింగ్ అధికారులను ప్రోత్సహించటంతో నిర్మాణదారులు రెచ్చిపోతున్నారు. అధికారులు తమ ఫిర్యాదులను పట్టించుకోకపోవటంతో బాధితులు కోర్టులను ఆశ్రయించగా, నిర్మాణాలను నిలిపివేయాలని, తదుపరి ఆదేశాలిచ్చే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదంటూ కోర్టులు స్టేటస్ కో ఆదేశాలు జారీ చేసినా, కనీసం వాటిని కూడా అమలు చేసేందుకు కూడా బల్దియా అధికారులు ముందుకు రావటం లేదు. కాప్రా సర్కిల్‌లోని చర్లపల్లి డివిజన్ లోని ప్రధాన రహదారి లో శాంతినికేతన్ స్కూల్ యజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ అంతస్తులు అదనంగా నిర్మిస్తున్నారు, ఇంత జరుగుతున్న ఇప్పటివరకు టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేయకపోవడం నిర్మాణ పనులను ఆపకపోవడం చూస్తుంటే ఎంత భారీ స్థాయిలో అవినీతి జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు.

### చైన్ మాన్ లదే హావా..

కాప్రా సర్కిల్ లో అక్రమ నిర్మాణం చేయాలంటే చైన్ మెన్ లకి భారీగా ముడుపులు ఇవ్వాల్సిందే ఆలా అయితేనే ఎన్ని ఫిర్యాదులు వచ్చిన వాటిని లెక్క చేయకుండా ఆ నిర్మాణం సజావుగా జరగనిస్తారు. లేదంటే నిర్మాణ సమాచారం అధికారుల వరకు చేర్చి దాన్ని కూల్చే వరకు వదలరు. ఆ కూల్చిన దానిలో నిర్మాణం యధావిధిగా జరగాలంటే చైన మేన్ , సెక్షన్ ఆఫీసర్, ఏసీపీ కి భారీగా చెల్లించాల్సిందే. ఇలా అక్రమ సంపాదనతో కోట్లకు పడగలెత్తారని. వీరి పై ఏసీబీ దాడులు చేస్తే కళ్ళు చెదిరే ఆస్తులు బయటపడతాయని నగర వాసులు ఆరోపిస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో చైర్మన్ ల కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఏమైనా అంటే ఎమ్మెల్యే పేరు చెప్పి తప్పించుకోవడం ఇక్కడ పరిపాటిగా మారింది.



### విధుల నిర్వహణలో ఏసీపీ వైఫల్యం

కాప్రా సర్కిల్ ఏసిపి గిరిరాజ్ అవినీతి సొమ్ముతో కోట్లకు పడగలెత్తారు విధి నిర్వహణలో పూర్తిగా విఫలమైతున్నారు.క్షేత్ర స్థాయిలో పర్యటించరు, ఆఫీసులో అందుబాటులో ఉండరు, నిర్వర్తించాల్సి విధులను అస్సలు పట్టించుకోరు, నిబంధనలకు విరుద్దంగా జరుగుతున్న నిర్మాణాలపై ఫిర్యాదులు చేసినా ఏ మాత్రం స్పందించరు. మరికొందరు అధికారులు ఈ ఫిర్యాదులను అడ్డుగా పెట్టుకుని అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు. అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా కనీసం అడ్డుకోరు సందర్శన వేళల్లో సామాన్యులకు అందుబాటులో ఉండని ఈ టౌన్ప్లానింగ్ అధికారులు ఎవరి కోసం ఎందుకోసం విధుల్లో కొనసాగుతున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### విధుల నిర్వహణలో ఏసీపీ వైఫల్యం

కాప్రా సర్కిల్ ఏసిపి గిరిరాజ్ అవినీతి సొమ్ముతో కోట్లకు పడగలెత్తారు విధి నిర్వహణలో పూర్తిగా విఫలమైతున్నారు.క్షేత్ర స్థాయిలో పర్యటించరు, ఆఫీసులో అందుబాటులో ఉండరు, నిర్వర్తించాల్సి విధులను అస్సలు పట్టించుకోరు, నిబంధనలకు విరుద్దంగా జరుగుతున్న నిర్మాణాలపై ఫిర్యాదులు చేసినా ఏ మాత్రం స్పందించరు. మరికొందరు అధికారులు ఈ ఫిర్యా దులను అడ్డుగా పెట్టుకుని అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు. అక్రమ నిర్మాణాలు చేపడు తున్నా కనీసం అడ్డుకోరు సందర్శన వేళల్లో సామాన్యులకు అందుబాటులో ఉండని ఈ టౌన్ప్లా నింగ్ అధికారులు ఎవరి కోసం ఎందుకోసం విధుల్లో కొనసాగుతున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### పత్తా లేని విజిలెన్స్

అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం కేవలం పేరుకే పరిమితమైంది. విధి నిర్వహణలో పూర్తిగా విఫలమైన విజిలెన్స్ అధికారులతో అవినీతి అధికారులు రెచ్చిపోతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి అక్రమాలపై విజిలెన్స్ పూర్తిగా విఫలం చెందింది. విజిలెన్స్ విభాగంతోని అవినీతి ఒక్క శాతం కూడా కట్టడి చేయలేకపోతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు జిహెచ్ఎంసి బిజినెస్ విభాగం అంటేనే అవినీతి అక్రమాలకు మారుపేరుగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. సమస్యని విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం ఏమాత్రం ఉండడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు కేవలం పిచ్చుకలపై బ్రహ్మాస్త్రం సంధిస్తున్న విజిలెన్స్ అధికారులు బడా అక్రమ నిర్మాణాలను పట్టించుకోవటం లేదు అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




## మానవత్వం చాటుకున్న రక్షక బటులు

- నాగర్ కర్నూల్ జిల్లా పోలీసుకు సలాం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ మార్కెట్ యార్డులో నిన్న జరిగిన లోక్సభ ఎన్నికలలో భాగంగా ఓటర్లు అమూల్యమైన ఓటును వేయడం జరిగింది. ఓటు వేసిన యంత్రాలను భద్రపరిచిన గోదాం దగ్గర వ్యవసాయ మార్కెట్ లో అహర్నిశలు కష్టపడి పండించిన పంట అమ్ముకోవడానికి వచ్చిన రైతు కి ఎదురైన వర్షం తాకిడికి పండించిన పంట నీటి పాలు కాకుండా రక్షకబటులు అనే పదానికి విలువైన అర్థం చూపించిన రక్షకబటులు తమ వంతు కృషి చేసి రైతుకు సహకరించిన పోలీసులకు ప్రజలు సెల్యూట్ చెబుతున్నారు.

## ప్రజల్లో విశ్వాసనీయత కోల్పోతున్న కేసీఆర్

- కెసిఆర్, కేటీఆర్ మాటలే వాళ్ల స్థాయిని దిగజారుస్తున్నాయా.?
- పార్టీని నమ్ముకున్న వాళ్లను పక్కన పెట్టారు. జంపింగ్ నేతలకు పదవులు ఇచ్చారు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అనేక ఆటుపోట్లను ఎదుర్కొని రెండుసార్లు పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి తెలంగాణలో బీఆర్ఎస్ ను తిరుగులేని శక్తిగా నిలిపిన కేసీఆర్ ప్రస్తుతం రాజకీయాల్లో విశ్వసనీయత కోల్పోతున్నారా.? ఇందుకు కారణం ఆయన వరుసగా చేస్తున్న వ్యాఖ్యలేనా.?2019లోక్ సభ ఎన్నికల నాటి నుంచి జాతీయ రాజకీయాల పట్ల కేసీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను ఇందుకు కారణంగా ఉదాహరిస్తున్నారు పరిశీలకులు. 2019లోక్ సభ ఎన్నికలకు ముందు ఫెడరల్ ఫ్రంట్ అంటు, కేంద్రంలో ప్రాంతీయ పార్టీలదే అధికారమని హడావిడి చేసిన కేసీఆర్ ఆ తర్వాత ఫెడరల్ ఫ్రంట్ ఊసే ఎత్తలేదు. పైగా ఆ ఎన్నికల్లో కారు - సారు- పదహారు - ఢిల్లీలో సర్కార్ అంటు ప్రచారం చేసుకున్న గులాబీ పార్టీ 9 సీట్లకు మాత్రమే పరిమితమైంది. అయినను, బీఆర్ఎస్ ను జాతీయ పార్టీగా మార్చడంతో జాతీయ రాజకీయాల్లో కీలక భూమిక పోషిస్తామని, దేశానికి తెలంగాణ మోడల్ అవసరమని జాతీయ స్థాయిలో పెద్దఎత్తున ప్రచారం చేసుకున్నారు. పోతే 2023ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ఓటమి పాలవ్వడంతో జాతీయ రాజకీయలపై ప్రాధాన్యతను పూర్తిగా తగ్గించేసింది. అయితే కేసీఆర్ ను నమ్మి వివిధ రాష్ట్రాల్లో బీఆర్ఎస్ లో చేరిన నేతలకు కేసీఆర్ వైఖరి మింగుడు పడక కొత్త దారులు వెతుక్కున్నారు. ఈ సమయంలోనే వచ్చిన లోక్ సభ ఎన్నికలు బీఆర్ఎస్ కు సవాల్ గా మారడంతో మళ్లీ కేంద్రంలో చక్రం తిప్పేది బీఆర్ఎసే అని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ ఉనికికి అవసరమే కానీ, జనాలకు మాత్రం వెగటు పుట్టించాయి. 2019లో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే పార్లమెంట్ ఎన్నికల్లో చతికిలపడింది. ఇప్పుడు రాష్ట్రంలో అధికారం కూడా కోల్పోయినప్పటికీ కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పనున్నామనే వ్యాఖ్యలు అతిగా అనిపిస్తున్నాయి.పార్టీ ఉనికి కోసమే కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేసినా వాటిని ఓటర్లు పెద్దగా పరిగణనలోకి తీసుకోకపోగా జనాల్లో కేసీఆర్ పట్ల విశ్వసనీయత పూర్తిగా సన్నగిల్లేందుకు ఈ వ్యాఖ్యలే కారణమనే వాదనలు వ్యక్తం అవుతున్నాయి.

### బీఆర్ఎస్ కొంపముంచనున్న క్రాస్ ఓటింగ్

ఆసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో లోక్ సభ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీఆర్ఎస్ కు ఈ ఎన్నికల్లోను పరాభవం తప్పదా.? హోరాహోరీ పోరులో బీఆర్ఎస్ ను క్రాస్ ఓటింగ్ దారుణంగా దెబ్బతీయనుందా అంటే అవుననే అంటున్నారు రాజకీయ పరిశీలకులు.

రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటైనా గెలుస్తుందా .? అనే విమర్శల మధ్య కేసీఆర్ బస్సు యాత్ర ఆ పార్టీకి కొత్త బలాన్ని ఇచ్చింది. మెదక్, సికింద్రాబాద్, నాగర్ కర్నూల్ సెగ్మెంట్లలో పార్టీ విజయం ఖాయమని లెక్కలు వేసుకుంది కానీ, ఆ పార్టీని క్రాస్ ఓటింగ్ దారుణంగా దెబ్బతీయనుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. బీఆర్ఎస్ పై అసంతృప్తితో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిన తెలంగాణ ప్రజలు, ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ అవలంభిస్తోన్న విధానాలనే అనుసరిస్తోందని వారంతా బీజేపీ వైపు టర్న్ అయ్యారన్న విశ్లేషణలు బీఆర్ఎస్ లో అలజడి రేపుతున్నాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్నాళ్ళు ఆధిపత్యం చెలాయించిన లీడర్లే మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హస్తం పార్టీలో జాయిన్ కావడం ఓటర్లను ఆలోచనలోకి నెట్టేసింది. అదే సమయంలో పార్లమెంట్ ఎన్నికల్లో జాతీయ అంశాలే ఎజెండాగా ఉండటం, కాంగ్రెస్ - బీజేపీ మధ్య హోరాహోరీ పోరులో బీఆర్ఎస్ ను ఓటర్లు లైట్ తీసుకున్నారని దాంతో మెజార్టీ నియోజక వర్గాల్లో క్రాస్ ఓటింగ్ తమకు అనుకూలిస్తుందని బీజేపీ లెక్కలు వేసుకుంటుండగా, బీఆర్ఎస్ ఆందోళన చెందుతోంది. పెద్దపల్లి, నాగర్ కర్నూల్, మెదక్, సికింద్రాబాద్ సెగ్మెంట్లలో విజయంపై ధీమా వ్యక్తం చేస్తోన్న క్రాస్ ఓటింగ్ బీఆర్ఎస్ పట్ల శాపంగా మారుతుందన్న ప్రకారం జరుగుతోంది . నాలుగు స్థానాల్లో గెలుపుపై ఆశాభావం వ్యక్తం చేస్తున్నను క్రాస్ ఓటింగ్ బీఆర్ఎస్ పుట్టి ముంచుతుందన్న వాదనలు పార్టీ నేతలను నైరాశ్యంలోకి నెట్టేస్తున్నాయి. ఏది ఏమైనా బీఆర్ఎస్ కు గడ్డు కాలం ఎదురైందని నమ్మి అందలం ఎక్కించిన నాయకులే పార్టీని నిలువునా ముంచుతున్నారు. ఇతర పార్టీల నుండి వచ్చిన నేతలను అందలం ఎక్కించడంతో తిరిగి ఆ నేతలు పార్టీ మారడంతో ఇప్పుడు పార్టీ ఖాళీ అయింది. ఇతర పార్టీ నుండి వచ్చిన నేతలు పాయె బిఆర్ఎస్ పార్టీని నమ్ముకున్న నేతలను కేసీఆర్, కేటీఆర్ లు ఆదరించకపాయె మరి పార్టీ ఎలా బలంగా ఉంటుందో వాళ్లకే తెలియాలి.

## లాలాపేట్‌లో యదేచ్ఛగా భారీ షెడ్ల నిర్మాణం

### మున్సిపల్ అధికారుల సిబ్బంది అండ.?

- ఫిర్యాదు చేసిన పట్టించుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు
- గతంలో ఆపిన అధికారులు ఎన్నికల సమయంలో నిర్మాణం
- ఎన్నికల బిజీలో అధికారులు, సిబ్బంది అదను చూసి నిర్మించిన అక్రమ నిర్మాణదారుడు



తార్నాక(ప్రశ్న న్యూస్) అవినీతి అక్రమాలకు నిలయంగా సికింద్రాబాద్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయము మారింది. డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాలే పరమ అవధిగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిబంధలను ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు, ప్రధాన రహదారి పక్కనే భారీ షెడ్ల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవటం లేదని పలువురు విమర్శిస్తున్నారు. లాలాపేట వినోబా నగర్ లో పక్కింటి నెంబర్ 12 14 363 పక్కన భారీ షెడ్ల నిర్మాణం జరిగింది. ఈ అక్రమ షెడ్ నిర్మాణదారుడు గతంలో నిర్మాణ పనులు కొనసాగిస్తుండగా టౌన్ ప్లానింగ్ అధికారులు అడ్డుకొని నిర్మాణ పనులు ఆపినారు. అయితే ఎన్నికల సమయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది బిజీగా ఉండటంతో ఇదే అదను అనుకొని అక్రమషడ్ నిర్మాణదారుడు నిర్మాణ పనులు పూర్తి చేయడం స్థానికులను విస్మయానికి గురిచేసింది ఈ విషయాన్ని టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎన్నికల తర్వాత చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు స్థానికులు పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారుల ఆదేశాలను కూడా అక్రమ షెడ్ నిర్మాణదారుడు నిర్మించడం చూస్తుంటే స్థానిక రాజకీయ నాయకుల హస్తం ఉందని అందుకోసమే అధికారులు కూడా మామూలు తీసుకొని మౌనంగా ఉన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. షెడ్ల నిర్మాణాలకు ఏలాంటి అనుమతులు లేకుండానే అధికారులకు లంచాలు ఇచ్చి వెలుస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యహరించడం జరుగుతుందని స్థానికులు మండిపడుతున్నారు. అక్రమ షెడ్ల పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు అండగా ఉంటూ షెడ్ల నిర్మాణాలకు వత్తసు పలుకుతున్నారనే ఆరొపనలున్నాయి. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో కూల్చివేసిన భవనాలు కూడా యధావిధిగా నిర్మాణాలు జరుగుతున్నాయి అంటే అధికారులు అమ్ముడుపోతున్నారా సిబ్బంది అమ్ముడుపోతున్నారా అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. సర్కిల్ పరిధిలోలు పలు కాలనీల్లో వెలుస్తోన్న అక్రమ నిర్మాణాలను అడ్డ అదుపు లేకుండా పొయింది. తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణాలకు ఏలాంటి పొంతన లేకుండా అడ్డగొలు నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునే నాధుడే కరువైయ్యారు. అధికారుల చేతివాటంతో పలు కాలనీల్లో అక్రమ కట్టడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని కాలనీవాసులు విమర్శిస్తున్నారు. కూల్చివేతలు తూతూ మంత్రంగా చేసి మరుసటి రోజు నుండే అక్రమ నిర్మాణాలను చేయించడం సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు వెన్నతో పెట్టిన విద్యగా మారిందని దీనిపై జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బారీ షెడ్లు, అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కొరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588